
4 లో

## శ్వేతార్కలో ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి




# సూర్య

దినపత్రిక

www.suryaa.com



ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం । 6 । మార్చి । 2025 । పేజీలు : 18


# ప్రశాంతంగా పరీక్షలు

- ఇంటర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు
- ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు నిర్వహించాలి
- పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు
- పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు తీసుకున్న చర్యలపై క్షేత్ర స్థాయిలో పరిశీలన
- ఇంటర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు





సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 05, మేజర్ న్యూస్ సూర్య: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, పోలీ సులు అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగా పరీక్ష నిర్వహిస్తున్నారు, నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా, లేదా అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగు నీటి వసతి, ఏఎన్ఎం , టా యిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు.ఎలాంటి లోటు పాట్లకు



మిగతా 2లో..








ప్రభుత్వ ఖజానా కు తూట్లు పొడుస్తున్న

## మండల పంచాయతీఅధికారి

ఎమ్మెల్యే బంధువును అంటూ

అవినీతికి పాల్పడుతున్న అధికారి

ఎమ్మెల్యే లెటర్ ఉందంటూ కిందిస్థాయి

ఉద్యోగుల ను బెదిరింపులకు గురి..

గత ఐదు నెలలుగా మల్టీ పర్పస్ వర్కర్ల పేరుతో

గ్రామాలలో నిధులు స్వాహా

జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రం

అందజేసిన పంచాయతీ అధికారులు

7 లో

2 లో

## మా బంగారాన్ని మాకు ఇప్పించండి మహా ప్రభో

ఎస్బిఐ బ్యాంకు ముందు బంగారం

చోరీ బాధితుల ఆందోళన



నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న

## ముఠా అరెస్ట్



34 లక్షల రూపాయల విలువ గల

నకిలి పురుగు మందులు స్వాధీనం

రెండు కార్లు, ఐదు సెల్ ఫోన్లు,

నకిలీ పురుగు మందు లేబుళ్లు సీజ్


వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

2 లో

## నేటి నుంచి కొమ్మాల జాతర బ్రహ్మోత్సవాలు

10న స్వామివారి కళ్యాణం

14న బండ్లు తిరుగుట (జాతర ప్రారంభం)



3 లో

## ప్రశాంతంగా పరీక్షలు


మొదటి పేజీ తరువాయి..

తావులే కుండా సజావుగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే అన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీ యింగ్ కు అవ కాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచ్‌లు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూ డదని సూచిం చారు. కలెక్టర్ల వెంట విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## రామప్పను సందర్శించిన విదేశీయులు



వెంకటాపూర్(రామప్ప) మార్చి 5 మేజర్ న్యూస్ సూర్య : యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని ఫ్రాన్స్ దేశానికి చెందిన టీనా, పోలాండ్ దేశవాసులు బుధవారం సందర్శించగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్లు వారిని సాధారంగా ఆలయంలోకి ఆహ్వానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు.అ నంతరం రామప్ప ఆలయ విశిష్టత గూర్చి గైడ్ గోరంట్ల విజయ్ వారికి వివరించగా రామప్ప



దేవాలయం మహా అద్భుతమని వరన్నారు. అనంతరం రామప్ప ఆలయ నిర్మాణ వివరాలు అడిగి తెలుసుకున్నారు ఆలయ గోపురానికి వినియోగించిన నీటిలో తేలాడే ఇటుకలను స్వయంగా పరిశీలించి ఆశ్చర్యానికి గురయ్యారు. రామప్ప గుడిలోని అద్భుత శిల్పాలను చూస్తూ ఎంతో ఆశ్చర్యానికి గురయ్యారు. అనంతరం రామప్ప సాగర్ లో బోటు షికారు చేస్తూ ఆనందించారు.

## మా బంగారాన్ని మాకు ఇప్పించండి మహా ప్రభో

రాయపర్తి, మార్చి 5(మేజర్ న్యూస్ సూర్య): వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు లో గత మూడు నెలల క్రితం ఎస్బిఐ బ్యాంకు లో 19 కిలోల బంగారం ఆభరణాలు చోరీకి గురవడంతో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది బ్యాంకులో బంగారు ఆభరణాలు కుదవ పెట్టుకున్న బాధితులకు అప్పుడు బ్యాంకు అధికారులు మీ సొమ్ము ఎక్కడికి పోదు తిరిగి చెల్లిస్తామని హామీ ఇచ్చారు దీంతో ధీమాగా ఉన్న బాధితులు గత మూడు నెలలుగా బ్యాగు చుట్టూ తమ ఆభరణాల కోసం తిరుగుతూనే ఉన్నారు అయితే తిరిగి తిరిగి వేసారిన బాధితులు బాధితులు బుధవారం బ్యాంకు లోకి వచ్చి ఆందోళన చేపట్టారు. దుండగులు 19 కిలోల బంగారాన్ని దోచుకు వెళ్లడం చోరి జరిగి దాదాపు మూడు నెలలు దాటినప్పటికీ తమ బంగారానికి విలువ కట్టివ్వకపోవడంతో బాధితులు అందోలకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము కుదువ పెట్టిన బంగారం కు ధర కట్టిస్తామని బ్యాంక్ అధికారులు చెప్పి తమను బ్యాంక్ చుట్టూ తిప్పిస్తున్నారని అన్నారు.పోయినా బంగారానికి తరుగు తీసి డబ్బులు చెల్లిస్తామని బ్యాంక్ అధికారులు చెపుతున్నారని అన్నారు.తమ బంగారానికి మార్కెట్ ధర చెల్లించి తమను ఆదుకోవాలని కోరారు.పోయినా బంగారానికి డబ్బులు చెల్లించకుండా అధికారులు బ్యాంక్ చుట్టూ తిప్పుతూ ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు.ఉన్నత అధికారులు స్పందించి తమకు న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు.లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని అన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

**ప్రతి ఒక్క విద్యార్థి ని ఉపాధ్యాయులు వ్యక్తిగత బాధ్యత తీసుకొని మార్గ నిర్దేశనం చేయాలి**

**100 శాతంఉత్తీర్ణత సాధించాల్సిందే**

**విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**అమ్మ ఆదర్శ పాఠశాల పనులను సత్వరమే పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

జనగామ అర్బన్, మార్చి 05, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పదవ తరగతి





ఫలితాలు 100 శాతం సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మండల విద్యాశాఖ అధికారులు, హెడ్మాస్టర్ లతో కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సబ్జెక్ట వారీగా వెనుక బడిన విద్యార్థుల జాబితాను తీసుకొని ఆయా సబ్జెక్ట లో ఉత్తీర్ణత సాధించేందుకు చేపట్టవలసిన అంశాల పై సమీక్షించారు.విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ చూపాలని పరీక్షా సమయం సమీపిస్తున్నందున గత నాలుగైదు సంవత్సరాలుగా నిర్వహించిన వార్షిక ప్రశ్న పత్రాలను తీసుకొని అందులో కామన్ గా ఉన్న ప్రశ్నలకు సమాధానాలు తెలియజేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల మానసికంగా దృడంగా ఉన్నప్పుడు విద్య పట్ల ఆసక్తి చూపుతారని ఆ దిశగా అధికారులు కృషి చేయాలన్నారు.అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల పనుల ప్రగతిని సమీక్షిస్తూ పనులు వేగవంతం చేయాలన్నారు. పూర్తి చేసిన పనులకు నిధులు చెల్లింపు చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ , అకడమిక్ మానిటరింగ్ అధికారి బొమ్మన బోయిన శ్రీనివాస్ , జిసిడిఓ గౌసియా బేగం, ప్లానింగ్ సెక్టోరల్ అధికారి తోట రాజు మరియు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

హనుమకొండ , మార్చి 05, మేజర్ న్యూస్ సూర్య, వరంగల్ పోలీస్ కమి షనరేట్ పరిధిలో అన్నదాతలను మోసం చేస్తూ పెద్ద మొత్తంలో నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్న కుషాయిగూడ కు చెందినన పిల్ల నాగ వెంకట రంగారావు, హైదరాబాద్ కు చెందిన ముద్దంగుల ఆదిత్య, భాస్కర్ రెడ్డి, దూదిమెట్ల శ్రీధర్ ,బళ్లారి జిల్లా కు చెందిన పిట్ల నవీన్ లను అరెస్ట్ చేసి వారి నుండి 34 లక్షల రూపాయల విలువ గల వివిధ కంపెనీల పేర్లు కలిగి ఉన్న నకిలీ పురుగు మందులతో పాటు రెండు కార్లు, ఐదు సెల్ ఫోన్లు, నకిలీ పురుగు మందు లేబుళ్ళ ను స్వాధీనం చేసుకు న్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. అ రెస్ట్ కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ రెండు రోజుల క్రితం టాస్క్ ఫోర్స్, మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా వరంగల్ గోపాలస్వామి గుడి ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పా రు. అనుమానస్పదంగా ఉన్న ఒక కారు ను తనిఖీ చేయగా ఆ కారులో పురుగు మందుల డబ్బాలను గుర్తించినట్లు తెలిపారు. కారులో ఉన్న నిందుతుల్లో ఒకడైన కాట్రగౌడ్ భాస్కర్ రెడ్డిని అదుపులోకి తీసుకొని విచా రించగా నిందితుడు నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్నట్లు గా పోలీ సుల ఎదుట అంగీకరించినట్లు పేర్కొన్నారు. మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తంగా మంగళవారం నిందితు డు కాట్రగౌడ్ భాస్కర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ , మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా హైదరాబాద్ లోని చర్లపల్లి ప్రాంతంలో




నింది తుల గోడౌన్ పై దాడి చేసి మి గితా నలుగురు నిందితులతో పాటు బెయర్ , టాటా , కోర్టెవాతో మరో నాలుగు కంపెనీల పేర్లతో నకిలి పురుగు మందులు, గడ్డి మందులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులను విచారించగా పురుగు మందులకు అవసరమైన ముడి సరుకులను కొనుగోలు చేసి వాటి ద్వారా డిమాండ్ ఉన్న కంపెనీ పేర్లతో నకిలీ పురుగు మందులను త యారు చేసి రైతులను మోసం చేస్తున్నట్లు నిందితులు అంగీకరించడంతో పోలీసులు వారిని అరెస్ట్ చేసి నకిలీ పురుగు మందులు, నకిలీ గడ్డి మందులను , లేబుళ్లను స్వాధీనం చేసుకు న్నట్లు సిపి తెలిపారు. నిందితులను పట్టుకోవడం లో ప్రతిభ కనబర్చిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, టాస్క్ ఫోర్స్, వరంగల్ ఏసిపిలు మధుసూదన్, నందిరాం నాయక్ , సిఐలు సార్ల రాజు, గోపి, ఎస్సైలు భాను ప్రకాశ్, లచ్చయ్యా, సాంబయ్యా, ఏఏఓ సల్మాన్ పాషా, కానిస్టేబుల్స్ సురేష్, సాం బరాజు, సురేందర్, రమేష్ లను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.



# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

## పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి5,మేజర్ న్యూస్ (సూర్య ): ఇంటర్ పరీక్షలు మహబూబాబాద్ జిల్లాలో పకడ్బందీగా ప్రారంభమ య్యాయి. జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పరీక్షల తొలిరోజు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు.సీసీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా.. లేదా అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఎఎన్ఎం, టాయిలెట్స్ అందుబాటుపై ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని పరీక్షల సిబ్బంధికి సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని కలెక్టర్ వెంట పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ , తదితరులు ఉన్నారు.జిల్లాలో మొదటి సంవత్సరం విద్యార్థుల సంఖ్య 4673 గాను,పరీక్షలకు 424మంది విద్యార్థుల హాజరైయ్యారు. పరీక్షలకు 247 మంది విద్యార్థులు గైహాజరైయ్యారు.మొదటి ఇంటర్ పరీక్షల కు 91 శాతం హాజరయ్యారు.

# వేములపల్లి పాఠశాల లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

## ఉన్నత శిఖరాలను అధిరోహించడమే మా లక్ష్యం

## డిఈఓ గా పంతం రోహన్,హెచ్ ఎం సుష్మిత

దంతాలపల్లి మార్చి 05(సూర్య న్యూస్): మండలంలోని వేములపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలోబుధవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు సందర్భంగా డిఈ ఓ గా వ్యవహరించిన విద్యార్థి పంతం రోహన్ మాట్లాడుతూ, స్వయం పరిపాలనా సందర్భంగా ఈ బాధ్యత నిర్వహిాంచడం చాలా సంతోషంగా ఉందని,భవిష్యత్తు లో ఉన్నత చదువులు చదివి,ఉన్నత శిఖరాలకు చేరుకోవడమే మా లక్ష్యం అని అన్నారు, అదే విధంగా మా పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమం లో నాతో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గా వ్యవహరించిన విద్యార్థులకు శుభకాంకాంక్షలు తెలుపారు,ఈ అవాకాశం ఇచ్చిన ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి,ఉపాధ్యాని ఊధ్యాయులు వెంకన్న,మల్లయ్య, అనిల్,భవాని,రజిత,లకు ధన్యవాదాలు తెలియజేశారు, ఈ స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలుగా గుండగాని సుస్మిత,ఉపాధ్యాయులు గా తే జశ్విని దీపిక,అభినయ్, తేజస్,మనోహర్,మణికంఠ సూద్దార్థ,సాక్షత్, రాజు తదితరులు పాల్గొన్నారు.







# పశువులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు

## వెంకటాపురం మండల సిఐ బండారి కుమార్

వెంకటాపురం నూగూరు మార్చి 5 సూర్య మేజర్ న్యూస్ : పశువులను అక్రమంగా రవాణా చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెంకటాపురం మండలం సిఐ బండారి కుమార్ తెలిపారు.ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు చొక్కాల గ్రామ సమీపంలో అక్రమంగా పశువులు తరలిస్తున్న 4 బొలెరో వాహనాలను సీజ్ చేయడం జరిగింది.ఈ వాహనాలు నిందితుల కథనం ప్రకారం చర్ల నుండి హైదరాబాద్ కి తరలిస్తున్నట్లు గా తెలిసింది.తరలిస్తున్న 8 మందిని అరెస్టు చేసి అందులో తరలిస్తున్న 42 పశువులను గోశాల కు తరలించడం జరిగింది.నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : సిఐ బండారి కుమార్ ఎవరైన పశువులను అక్రమ రవాణా చేస్తే చట్టప్రకారం కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయడం జరుగుతుంది. ఇలా తరుచుగా అక్రమంగా పశువులు రవాణా చేస్తే పిడి యాక్ట్ నమోదు చేస్తామన్నారు. ఎవరైన పశువులను రవా ణా చేసే ముందు పశు వైద్యాధికారితో అనుమతి తీసుకొని యానిమల్ యాక్ట్ నిబంధనల ప్రకారం రవాణా చేయలన్నారు. పశువుల రవాణా చేసే సమయంలో ఏ రైతు వద్ద ఎక్కడ కొనుగోలు చేసినారు,అక్కడ సంబంధిత గ్రామ పంచాయతీ అనుమతి రశీదులు తప్పని సరిగా చూపించాలని అన్నారు. కేవలం ఆవుల అనే కాదు, ఎద్దులు కూడా నిబంధనలకు లోబడి మాత్రమే రవాణా చేయాలి. పశువులు రవాణా చేసినప్పుడు వాటిని ఇరుకుగా హింశాత్మకంగా గాలి వెలుతురు తగలకుండా రవాణా చేస్తే చట్ట పక్రారం కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. పశువుల అక్రక రవాణా సమాచారం వస్తే పోలీస్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. అంతే కాని ఎరైన అక్రమ రవాణా అడ్డుకొని వా రితో అనవసరంగా గొడవ చేస్తే వారి పై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరగుతుందని తెలిపారు. ఎవరైనా పశువులు అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. అక్రమ రవాణా నివారణకు పోలీసులకు సహకారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొప్పుల తిరుపతిరావు హెచ్ సి రాజమౌళి ,ఎఎస్ఐ రామచంద్రు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.








## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి మార్చ్ 5 (మేజర్ న్యూస్): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీసీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా, లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏఎన్ఎం, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచ్ లు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించ కూడదని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ తదితరులు ఉన్నారు.

## శ్వేతార్కలో ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి



వరంగల్ లీగల్: మార్చ్ 5: మేజర్ న్యూస్ (సూర్య): స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దివ్య క్షేత్రంలో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా దేవాలయ ప్రాంగణంలోనే కొలువై ఉన్న వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి దేవాలయ ఇంచార్జ్ తుమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం విశేష పూజలు,అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.శ్వేతార్క మూల గణపతి ఆలయ అర్చకులు రోహిత్ ఉపాధ్యాయ ఆధ్వర్యంలో ఐనవోలు సాయి కృష్ణ శర్మ మంత్రోచ్చారణ, మూలమంత్ర హవనం ఘనంగా నిర్వహించారు. తొలుత స్వామివారికి పంచామృత సహస్రధారాభిషేకం అర్చకులు మనోజ్ త్రిపాటి,హరికృష్ణ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ అన్నపూర్ణ భవన్లో భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, దేవాలయ కార్యకర్తలు వరికోల్ సాయి మహేష్ రెడ్డి ,సంజీవ్ కుమార్, రాకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### సమాజం ముందుకు పోవాలంటే

# సమానత్వం అవసరం

**సమానత్వంతోనే సమాజ పురోగతి**

**మహిళా క్రీడలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు, సూర్య ప్రతినిధి మార్చ్ 5 (మేజర్ న్యూస్): ప్రస్తుత సమాజం ముందుకు పోవాలంటే సమానత అవసరమని, సమాజంలో మహిళలు, పురుషులలో విభేదాలు ఉండడం సమాజానికి మంచి కాదని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. ఈ నెల ఎనిమిదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో నిర్వహిస్తున్న క్రీడలను బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు 16 రకాల క్రీడలను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, క్రీడలలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. రెండు రోజులపాటు జరిగే క్రీడలను సంబంధిత అధికారులు



సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాకుండా మానసిక దృఢత్వాన్ని ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని దీని ద్వారా వివిధ శాఖల మధ్య ఉద్యోగుల మధ్య మంచి సఖ్యత సమన్వయం ఏర్పడతాయని అన్నారు. అంతేకాకుండా ఈ క్రీడా స్ఫూర్తితో మహిళలందరూ వారి శాఖలలో, ఉద్యోగ, వృత్తులలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ప్రజలకు పేదవారికి అందివ్వవలసినటువంటి సేవలను ఉత్తమ రీతిలో అందించాలని కోరుతూ ఈ మహిళా దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకొని మహిళలందరూ తమ తమ వ్యక్తిగత జీవితాలలో కూడా ఒక



ఉన్నతమైనటువంటి లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించుట కొరకు ముందుకు సాగాలని సూచించారు. బుధవారం రోజు షటిల్, స్కిప్పింగ్, చెస్, క్యారము, లెమన్ స్పూన్, గన్ని బ్యాగ్స్, మ్యూజికల్ చైర్, బెలూన్స్ తదితర ఆటలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. శిరీష , టి జి ఓ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ బి లక్ష్మణ నాయక్, జాయింట్ సెక్రెటరీ శైలజ, యశ్వంత్, రఫిక్, టీజీవో బాధ్యులు, మహిళా ఉద్యోగులు అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో పురోగతి అవసరం

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**ఎల్ఆర్ఎస్‌పై అవగాహన కోసం ప్రధాన, సర్కిల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు**

**వార్డు ఆఫీసర్ ల వారిగా పూర్తి చేసిన దరఖాస్తుల పై సమీక్ష**

వరంగల్ టౌన్, మార్చ్ 05 ,మేజర్ న్యూస్ సూర్య: ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలనలో పురోగతి అవసరం అని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు.క్షేత్ర స్థాయి లో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతి పై బుధవారం ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటివరకు పూర్తి చేసిన ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిని సమీక్షించి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన లో




వేగం పెంచాల్సిన అవసరం ఉందని ప్రజలకు అవగాహన కల్పించడం కోసం బల్దియా ప్రధాన కార్యాలయం తో పాటు కాశీబుగ్గ, ఖాజీపేట సర్కిల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సి పి ని ఆదేశించారు. వార్డు ఆఫీసర్ లు ప్రతి రోజు 50 దరఖాస్తులను పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని ఎల్ ఆర్ ఎస్ పై అవగాహన కోసం సర్వేయర్ ల సేవలు వినియోగించుకోవాలని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏసీపీలు రజిత, నస్రీన్ ,ఖలీల్, శ్రీనివాస్ రెడ్డి, యేర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# అనధికార లే ఔట్ల క్రమబద్దీకరణ

### ఈ నెల 31వ తేదీలోగా చేసుకుంటే 25 శాతం రాయితీ

### ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 5,మేజర్ న్యూస్ (సూర్య ):అనధికార లే ఔట్ల క్రమబద్దికరణకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిం దని ఈ నెల 31వ తేదీలోగా చేసుకుంటే 25 శాతం రాయితీ ఇస్తుందని జిల్లాలోని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ,క్షేత్ర స్థాయిలో ప్రజలందరికీ ఈ అవకాశం తెలిసే విధంగా ప్రచారం టామ్ టామ్, నిర్వహిం చాలని అధికారులకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో (స్థానిక సంస్థల,) (రెవెన్యూ )అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మ చారి, సంబంధిత అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ





సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ – 2020 క్రింద రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులు వచ్చాయని. గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ అయింది. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుంది. ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31వ తేదీ వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు ఉంటుందన్నారు. సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరిస్తారన్నారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలి. ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాన్నారు.2020 సంవత్సరంలో రూ 1000/– కట్టి ఎల్ఆర్ఎస్ లో దరఖాస్తు చేసుకున్న వారి అర్జీల పరిశీలన ప్రారంభమైంది. తమ ప్లాటు రెగ్యులరైజ్ చేసుకునే వారికి ప్లాటు రిజిస్ట్రేషన్ చేసుకున్న వాటి వాల్యుయేషన్ ప్రకారం ఎల్ఆర్ఎస్లో దరఖాస్తు ఫీజు వేస్తారు. దీంతో ఎల్ఆర్ఎస్లో దరఖాస్తు చేసుకున్న వారికి లాభం జరుగుతుంది. 2020 సంవత్సరంలో అప్లికేషన్ చేసుకున్నవారు, తమ తమ పురపాలక, సంబంధిత కార్యాలయాల్లో సంప్రదించి తమ ప్లాటును రెగ్యులైజ్ చేసుకోగలరన్నారు. అనధికార లే ఔట్ల క్రమబద్దీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఏమైనా అనుమానాలు, ఇబ్బందులు ఎదురైతే సంబందిత మునిసిపల్, గ్రామపంచాయతీ కార్యాలయాలలోని హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలన్నారు జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సి.ఈ.ఓ పురుషోత్తం,డి.పి.ఓ హరిప్రసాద్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి సాయి కిరణ్, మునిసిపాలిటీల కమిషనర్లు, మండలాల డిప్యూటీ తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# కొడవటంచ జాతర ఏర్పాట్లు పరిశీలన

### భక్తులకు సమర్ధవంతమైన సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### అధికారులకు దిశా నిర్దేశం,పలు సూచనలు

### సౌకర్యాలు సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ



రేగొండ,మార్చి 05,మేజర్ న్యూస్ (సూర్య): సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఈ నెల 9వ తేదీ నుండి 16వ తేదీ వరకు జరుగనున్న జాతర ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమర్ధవంతమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జాతర ఏర్పాటు పనులతో పాటు భద్రతా ఏర్పాట్లు,మంచినీటి సదుపాయాలు,పార్కింగ్, పారిశుద్ధ్య ఏర్పాటు పనులను స్వయంగా పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.భక్తుల రద్దీ





ఎక్కువగా ఉంటుందని,ట్రాఫిక్ నియంత్రణ,మెడికల్ క్యాంప్ల ఏర్పాటు, తాత్కాలిక మరుగుదొడ్లు, భక్తులు పుణ్య స్నానాలు చేసేందుకు సౌకర్యాలు వంటి తదితర పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. వాహనాలు పార్కింగ్ చేసేందుకు పార్కింగ్ స్థలాన్ని గుర్తించి వాహనాలు క్రమబద్దీకరణకు సైనేజి బోరడ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులు,నిర్వాహకులు కలిసి సమన్వయంతో పనిచేసి భక్తులకు ఉత్తమ సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేచించారు.అంతకు ముందు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.దేవస్థానం అధికారులు,అర్చకులు దేవాలయ సంప్రదాయం ప్రకారం జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికి స్వామి వారి ఆశీర్వచనాలు అందచేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎఎస్పీ బోనాల కిషన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల,విద్యుత్ డీఈ పాపిరెడ్డి,ఆలయ ఈవో మహేష్,ఆలయ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి, ఎన్ఎస్ఆర్ అధినేత నాయినేని సంపత్ రావు,ప్రజా ప్రతినిధులు ,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అధైర్య పడవద్దు అండగా ఉంటాం

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి

తొర్రూర్ మార్చి 5 మేజర్ న్యూస్, (సూర్య) : బాధిత కుటుంబాలు అధైర్య పడవద్దని వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటదని, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి అన్నారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు చర్లపాలెం గ్రామంలో ఇటీవల మరణించిన సముద్రాల వెంకటయ్య భార్య సముద్రాల భద్రమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటదని, ఎవరు కూడా ధైర్యపడవలసిన పనిలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా వారి వెంట ఉండి, ఏ కష్టం వచ్చినా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి చర్లపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి ధర్మారపు మహేందర్ బీరెల్లి మహబూబ్ రెడ్డి గొడ్డలి నరసయ్య బుచ్చిరెడ్డి అమిక్ ప్రవీణ్ ప్రశాంత్ వెంకన్న వెంకన్న ప్రవీణ్ చర్లపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి కొమ్మాల జాతర బ్రహ్మోత్సవాలు



10న స్వామివారి కళ్యాణం

14న బండ్లు తిరుగుట (జాతర ప్రారంభం)

18న రథోత్సవము

భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

ఆలయ ఈవో - అద్దంకి నాగేశ్వర్ రావు

ఆలయ ట్రస్టు చైర్మన్ - చక్రవర్తుల శ్రీనివాసా చార్యులు





గీసుగొండ,మార్చి 5 మేజర్ న్యూస్ (సూర్య): హోలీ పర్వదిన వేళ గిరిజనుల ఆరాధ్య దైవంగల కొమ్మాల జాతర నేటి నుంచి వైభవంగా ప్రారంభం కానుంది.నేటి నుండి(బుధవారం) లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి.ఈమేరకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.కొమ్మాల జాతర అనగానే రాజకీయ ప్రభల సందడి కనిపించేది. ఇప్పుడు రాజకీయ ప్రభలు,రికార్డింగ్ డాన్సు,డీజేలను నిషేధించారు.భక్తులు ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు.హోలి రోజు ఆలయం చుట్టూ గోవిందా గోవిందా నామస్మరణలతో ఎడ్ల బండ్లపై, ఒంటె, గుర్రం, మేక, ఏనుగు వంటి ఆకారాలతో ప్రభ బండ్లతో ఏర్పటు చేయను న్నారు. మైదానప్రాంత గిరిజనుల ఈ జాతరకు ఎక్కువ సంఖ్యలో తరిలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు.ఈ ప్రాంతంలో పుట్టిన గిరిజనులు ఎక్కడున్నా జాతరకు బంధుమిత్రులతో వచ్చి దర్శించుంటారు. జాతర సమయంలోనే గిరిజనులు పెళ్లి సంబంధాలను కుదుర్చుకోవటం ఆనవాయితీగా వస్తోంది. జిల్లాతోపాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. ఏటా 3 లక్షలకు పైగా భక్తులు మొక్కులు చెల్లించుకుంటారని అంచనా.

### పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి..

కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని భక్తులు కోరుతున్నారు. ఆలయ ప్రధాన ద్వారం నుంచి గుట్ట వరకు సెంట్రల్ లైటింగ్,డివైడర్లను ఏర్పాటు చేయాలని కోరుతు న్నారు. నాచినపెల్లి నుంచి ఆలయం వరకు బీటీ రోడ్డును నిర్మించాలని,ఆలయ ప్రాంగణంలో కాటేజీలు నిర్మిస్తే భక్తులు విడిది చేసే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. వరంగల్కు 20కి.మీ దూరంలో ఉన్న కొమ్మాల ఆలయాన్ని అభివృద్ధి చేస్తే టూరిజం కేంద్రంగా మారుతుందని పేర్కొంటున్నారు.

### ఆలయ స్థల పురాణం

వందల ఏళ్ల క్రితం కొమ్మిడి వంశస్థులు ఆలయ గుట్ట సమీపంలో జీవిస్తుండే వారు.కోతకు వచ్చిన మొక్కజొన్న చేనును ఓ రైతు కోయడం ప్రారంభించాడు.ఎంతకు కోత పూర్తి కాకపోవడంతో అలసి అక్కడే చెట్టునీడన కూర్చున్నాడు.అదే సమయం లో అక్కడికి వచ్చిన ఓ బాలుడు పంట చేనును తాను కోసిపెడతానని, అయితే కోయటానికి కొడ వలి, తాగడానికి దూపబుడ్డి కావాలని కోరుతాడు.సరేనని ఆ బాలునికి కొడవలి ఇచ్చి దూపబుడ్డి కోసం రైతు వెళ్తాడు.తిరిగి వచ్చే సరికి మొత్తం చేను కోసి ఉండటం చూసి ఆశ్చర్య పోతాడు.బాలుడి కోసం వెతకగా కనిపించక పోవడంతో రైతు ఇంటికి వస్తాడు. అదేరోజు రాత్రి ఆ రైతు కలలోకి బాలుడు వచ్చి తాను నరసింహ స్వామి నని ఇక్కడున్న గుట్టపై వెలుస్తున్నానని, ఆలయాన్ని కట్టించాలని చెబుతాడు.ఈ విధంగా ఆలయ నిర్మాణం జరిగిందని స్థలపురాణంలో ఉన్నట్లు ఆలయ అర్చకులు చెబుతారు.40 అడుగుల ఎత్తులో ఉన్న నల్లరాతి గుట్టపై రాతిగుహలో స్వామివారు వెలియగా అప్పటి నుంచి కొమ్మాల జాతర కొనసాగుతున్నట్లు పేర్కొంటున్నారు. పూర్వకా లంలో పాండవులు కూడా స్వామివారిని పూజించినట్లు స్థల పురాణంలో ఉన్నట్టు అర్చకులు. తెలిపారు.

### నేటి నుండి జాతర బ్రహ్మోత్సవాలు



లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ఈనెల 20 వరకు వైభవంగా నిర్వహిం చనున్నట్లు ధర్మకర్తల ఆలయ ట్రస్టు చైర్మన్ చక్రవర్తుల శ్రీనివాసా చార్యు లు, ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.6న అధ్యయ నోత్సవం, 7న బిందె తీర్థము,సేవా కాలము, 8న నిత్యవిధి, పరమపదోత్సవం ,9న అంకురారోపణం ,రక్షాబం ధనం, అగ్నిప్రతిక్ష,10న నిత్య హో మము, ద్వజా రోణము, బలిహరణము,రాత్రి స్వామి వారి కళ్యాణం,11న హనుమత్ సేవ వాహన సేవ,12న నిత్య హోమం,సింహ వాహన సేవ,13న గరుడసేవ,14న శకటమయానోత్సవం,(బండ్లు తిరుగుట),15న మొక్కుబడులు, సేవలు, అర్చనలు, 18న రథోత్సవం,19న పారువేట, పుష్పయాగం,నాగవెల్లి,20న శతఘటభిషేకంతో జాతర ముగుస్తుందని వారు తెలిపారు.జాతరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు పేర్కొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.



## పేషెంట్ కేర్, సెక్యూరిటీ, స్లీపర్స్ కు వేతనాలు పెంచాలి

**జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ నవీన్ కుమార్ కు వినతి**

**నేడు నిరసన కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 05 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రిలో స్పార్క్ ఏజెన్సీ లో విధులు నిర్వహిస్తున్న పేషెంట్ కేర్ ,సెక్యూరిటీ ,స్వీపర్ల సిబ్బందికి వేతనాలు పెంచాలని జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ కు బుధవారం వినతి పత్రం అందజేశారు. గత కొద్ది రోజులుగా ఆసుపత్రిలో లో చాలి చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నామని ఇబ్బంది తెలిపారు. పిఎఫ్, ఈపీఎఫ్, ఈఎస్ఐ వేతనాల పెంపు కోసం గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని సూపరిండెంట్ నవీన్ కుమార్ ను అనుమతి కోరారు. ఈ కార్యక్రమంలో సాగర్ ,పవన్, సంపత్ ,దిలీప్, ప్రశాంత్, రాజు, భార్గవ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి



**అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి.**

ములుగు, సూర్య ప్రతినిధి మార్చ్ 5 (మేజర్ న్యూస్): ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని



అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి. అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి సమస్యలు లేని వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. 2020లో దరఖాస్తు చేసుకున్న వారికి అప్పటి మార్కెట్ వాల్యూ ప్రకారమే ఫీజు ఉంటుందని, మార్చి 31 లోపున ఫీజు చెల్లించే వారికి 25 శాతం తగ్గింపు వర్తిస్తుందని ఇది మంచి అవకాశమని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలియ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రెవిన్యూ, ఇరిగేషన్, పంచాయితి రాజ్ అధికారులు సమన్వయం చేసుకుని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ ఆఫీసర్ అప్పలనాయుడు, తహసిల్దార్ విజయ భాస్కర్, ఎంపీలు, ఆర్ ఐ లు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల సమస్యలపై మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేత

### ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్

వెంకటాపూర్(రామప్ప) మార్చి 5 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర మంత్రి సీతక్క ను హైదరాబాద్(ప్రగతి భవన్)లో బుధవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్, భూపాలపల్లి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడంతో పాటు ములుగు జిల్లా, భూపాలపల్లి జిల్లా రైస్ మిల్లర్ల





సమ స్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్పందించిన మంత్రి సీతక్క వెంటనే సివిల్ సప్లై కార్పొరేషన్ కమిషనర్ కు ఫోన్ చేసి మాట్లాడటం జరిగింది. గతంలో మాదిరిగానే బియ్యం డెలివరీలు అయ్యేలా చూడాలని, వేరే జిల్లాల కు బియ్యం డెలివరీలు చేయలేరని పేర్కొన్నారు. అందుకుగాను కమిషనర్ సానుకూలంగా స్పందించడం జరిగిందని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రవీణ్, తిరుపతి గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు సీతక్క కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కోశాధికారి మోహన్, రైస్ మిల్లర్లు వాసుదేవ రెడ్డి,ఆరే విజయేందర్, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి యంసాని సంతోష్,కోశాధికారి రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఖజానా కు తూట్లు పొడుస్తున్న మండల పంచాయతీఅధికారి

**ఎమ్మెల్యే బంధువును అంటూ అవినీతికి పాల్పడుతున్న అధికారి**

**ఎమ్మెల్యే లెటర్ ఉందంటూ కిందిస్థాయి ఉద్యోగుల ను బెదిరింపు లకు గురి**

**గత ఐదు నెలలుగా మల్టీ పర్పస్ వర్కర్ల పేరుతో గ్రామాలలో నిధులు స్వాహా**

నడి కూడ మార్చి 5 మేజర్ న్యూస్ సూర్య: నూతన నడికుడ మండల పంచాయతీ అధికారిగా గత సంవత్సరం జూలై నెలలో బాధ్యతలు చేపట్టిన చేతన్ కుమార్ రెడ్డి నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ ఖజానాకు తూట్లు పొడుస్తూ డబ్బులు దండుకుంటున్నారని పలు ఆరోపణలు ఆలస్యంగా వెలుగులోకి వస్తున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళితే మండల పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి కిందిస్థాయి ఉద్యోగులపై పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నా సొంత బంధువు ఎమ్మెల్యే కి నేను చెప్పిందే వేదం అంటూ కింది స్థాయి ఉద్యోగులపై జులుం చూపిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు కింది స్థాయి ఉద్యోగుల నోట ఆలస్యంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. డబ్బులు సంపాదించడమే లక్ష్యంగా ఎంచుకున్న మండల పంచాయతీ అధికారి నా బంధువు ఎమ్మెల్యే కింది స్థాయి ఉద్యోగులు అందరూ నేను చెప్పినట్లు వినాలి అంటూ గ్రామాలలో మల్టీపర్పస్ వర్కర్లు తక్కువగా ఉన్నచోట ఎలాంటి గ్రామసభ తీర్మానాలు లేకుండా తన బంధువు పేరు నమోదు చేసి పలు గ్రామాలలో మల్టీ పర్పస్ వర్కర్ గా ఆన్లైన్ లో నమోదు చేయించి కింది స్థాయి ఉద్యోగులను బెదిరించి మల్టీపర్పస్ వర్కర్లను ఎమ్మెల్యే పెట్టుకోమని లెటర్ ఇచ్చారని వారికి అందజేసి గత ఐదు నెలల నుండి పలు గ్రామాలలో మల్టీపర్పస్ జీతభత్యాలు పొందుతున్నారని. కిందిస్థాయి ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. అదే కాకుండా గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ఆ గ్రామంలో కిందిస్థాయి ఉద్యోగులపై పెత్తనాలు చలాయిస్తూ మండల కార్యాలయంలో ఫర్నిచర్ ఇతర సామాగ్రిల కోసం డబ్బులు చెల్లించాలని అధిక మొత్తంలో వసూలు చేయడం జరిగిందని కింది స్థాయి ఉద్యోగులను డబ్బుల కోసం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఏమైనా అంటే ఎమ్మెల్యే రేవూరి నా సొంత బంధు అంటూ ఎమ్మెల్యే లెటర్స్ ఉన్నాయి కదా చెప్పింది చేయాలి అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని కిందిస్థాయి ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు .






అవినీతికి పాల్పడుతూ ప్రభుత్వ ఖజానాకు తూట్లు పొడుస్తున్న ఈ అధికారికి నెల క్రితం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఇన్చార్జి బాధ్యతలు అప్పజెప్పడం జరిగింది నాటినుండి ఇంకా కింది స్థాయి ఉద్యోగులపై పెద్ద ఎత్తున పెత్తనాలు చేస్తూ అందిన కాడికి దోచుకోవడమే లక్ష్యంగా పని చేస్తూ ఉద్యోగుల అందరి మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఎమ్మెల్యే పేరు బదనం చేస్తూ ఉద్యోగుల ను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి . అదే కాకుండా గత గ్రామాల మాజీ సర్పంచులు గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులు నిధులు వారికి చెల్లించకుండా ఈ అధికారి గ్రామాలలో కాంట్రాక్ట్ అవతారమెత్తి అతను చేసిన నిధులు తీసుకుంటున్నాడని పలు గ్రామాల మాజీ సర్పంచులు ఆరోపిస్తున్నారు. నడికుడ మండల ఇన్చార్జి ఎంపిడిఓ మండల పంచాయతీ అధికారిపై జిల్లా పంచాయతీ అధికారి కి బుధవారం గ్రామస్థాయి ఉద్యోగులు వినతి పత్రాలు అందజేయడం జరిగింది

**మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ కుమార్ ను వివరణ కోరగా....**

మండల ఇన్చార్జి ఎంపీడీవో మండల పంచాయతీ అధికారి చేతన్ కుమార్ రెడ్డి పై మల్టీపర్పస్ వర్కర్ల జీతభత్యాలు కాజేస్తున్నట్లు వస్తున్న ఆరోపణల పై జిల్లా అధికారుల దృష్టికి సమాచారం తెలియపరచి చట్టరీత్యా చర్యలు తీసుకునేలా చూసుకుంటానని ఎవరైనా అవినీతికి పాల్పడితే ఎవరిని ఉపేక్షించేది లేదు అని అన్నారు



## విద్యుత్తు సిబ్బందికి సన్మానం

కాటారం, మార్చి 05, మేజర్ సూర్య న్యూస్: నిరంతర విద్యుత్తు సరఫరాను అందించడంలో ఉత్తమ పనితీరు కనబరిచిన లైన్ మెన్, క్షేత్రస్థాయి సిబ్బంది పనిని గౌరవించే ఉద్దేశంతో నిర్వహించుకునే లైన్ మెన్ దివస్ సందర్భంగా విద్యుత్ సిబ్బందిని సన్మానించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఏఈ ఉపేందర్, సబ్ ఇంజనీర్ చందర్ రెడ్డి, లైన్ ఇన్ స్పెక్టర్ కిరణ్ కాంత్, లైన్ మెన్లు తిరుపతి, చంద్రమౌళి, కుమార్, స్వామి, అసిస్టెంట్ లైన్ మెన్ రమేష్, శ్రీకాంత్, శ్రీనివాస్, రాజేందర్ లతో పాటు క్షేత్ర స్థాయి సిబ్బంది ని సన్మానించారు.

## విద్యార్థులె ఉపాధ్యాయులైన వేళ



రాయపర్తి, మార్చి 5(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డీఈవో గా శివకుమార్, ఎంఈఓగా సాత్విక్, పాఠశాల హెచ్ఎంగా సంకీర్తన,కొంతమంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి మామునూరి శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటివి దోహపడతాయని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్,ఉపాధ్యాయులు స్వాతి, శ్రీదేవి, లక్ష్మి, మురళి ,వివేక్, నరేష్,రాజేంద్రప్రసాద్ లు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డి.ఎస్.పి




కాటారం, మార్చి 05, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి బుధవారం సందర్శించారు. విద్యార్థులు పరీక్షలు ఎలా రాస్తున్నారనేది అబ్జర్వ్ చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద విధులలో ఉన్న పోలీస్ సిబ్బందికి భద్రత ఏర్పాట్లు పరీక్షల అనంతరం ఎస్కార్ట్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డిఎస్పి తెలిపారు. డీఎస్పీ వెంట ఎస్సు అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచ సూత్రాలను పాటించాలి



తరిగొప్పుల మార్చ్ 5 మేజర్ న్యూస్ ( సూర్య): మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో పరీక్షలంటే భయాన్ని తొలగించి, ఉత్తేజాన్ని కలిగించేందుకు చేపట్టిన వినూత్న కార్యక్రమమైనా విజయోస్తులో భాగంగా మండల స్థాయి ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు, కలెక్టర్ కు అధికారులు పూలమొక్కలు అందించి స్వాగత పలికారు . అనంతరం సరస్వతి దేవి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు, విద్యార్థుల స్వాగత నృత్యంతో కలెక్టర్ నృత్యం చేసిన విద్యార్థులు అభినందించి ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించి విద్యార్థులలో ఉన్న కలలను బయటకు తీయాలని ఉపాధ్యాయులు సూచించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్మాట్లాడుతూ గత సంవత్సరం ఈ మండలం నుంచి వంద శాతం ఉత్తీర్ణత సాధించి చదివిన పాఠశాలను కనిపించిన తల్లిదండ్రులను గురువులను గర్వించేదగ్గ విధంగా విద్యాబుద్ధులు నేర్చుకొని గొప్ప స్థాయిలో ఉండాలని వారు తెలిపారు. పది పరీక్షలకు మరో 15 రోజుల సమయం మాత్రమే ఉందని, ప్రాధాన్యత కలిగిన అంశాలపై పట్టు సాధించే దిశగా నిరంతర సాధన చేయాలన్నారు. ఏదేని సబ్జెక్టులో వెనుకంజలో ఉన్న విద్యార్థులు ఈ 15 రోజుల్లో మరింత కష్టపడితే

## ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులవ్వాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



తప్పకుండా ఉత్తీర్ణులవుతారని, రేపటి నుంచి జరిగే ప్రీ-ఫైనల్ పరీక్షలకు మంచిగా సన్నద్ధమవ్వాలన్నారు. సమయాన్ని ఎంత మాత్రం కూడా వృథా చేయొద్దని, పరీక్షలో ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వాలన్నారు. గత ప్రశ్నపత్రాల ద్వారా ఖచ్చితమైన అంశాలను గుర్తించాలన్నారు. దానికి అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా చదవాలన్నారు. ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ప్రతి విద్యార్థి పంచ సూత్రాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. సమయానుకూలంగా నిద్ర, చదువు, ఆరోగ్యం చూసుకోవాలని సూచించారు.ఏదైనా సబ్జెక్టులో వెనుకంజలో ఉండే విద్యార్థులను దత్తత తీసుకొని, అటువంటి వారి పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో లక్ష్యం సాధించే దిశగా వారిని చదివించాలని, ఎవరూ కూడా ఫెయిల్ అవ్వడానికి వీల్లేదని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, అధికారులకు సూచించారు.అదే విధంగా (కలెక్టర్) పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాల కోసం ఏ విధంగా కృషి చేశారనే జీవితానుభవ పాఠాలను విద్యార్థులకు బోధించి, వారిలో



ఆత్మస్థైర్యాన్ని మేల్కొలిపి, పట్టుదలను కలిగించి ప్రోత్సహించారు.అనంతరం విద్యార్థులతో మమేకమై వారందరికీ వార్షిక పరీక్షల శుభాకాంక్షలు తెలియజేశారు.అంతకుముందు గణితం, విజ్ఞాన శాస్త్రంలోని పలు అంశాలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగారు. అందుకు గాను విద్యార్థులు ఇచ్చిన సరైన సమాధానాలతో సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, ఎంపిడిఓ దేవేందర్, జీసీడీఓ గౌసియా బేగం, ఏఎంఓ శ్రీనివాస్, ఎంఈఓ జానకి దేవి, ప్రిన్సిపాల్ రవీందర్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, మోటివేషనల్ స్పీకర్ భూక్యా వాసు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందోబస్తు

## ప్రశాంతమైన వాతావరణంలో ఇంటర్ పరీక్షలు

ఏటూరునాగారం. మార్చి 5మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు రెండు సెంటర్లలో ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్ష రాయగా పోలీసులు ముందస్తు జాగ్రత్తగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశానుసారము స్థానిక ఎస్సై తాజుద్దీన్ పరీక్ష కేంద్రాలపై 144 సెక్షన్ విధించారు. 100 మీటర్ల వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జన సమూహం లేకుండా భద్రత ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 313 మంది విద్యార్థులకు 288 మంది హాజరు కాగా 25 మంది గైరజారారు. ట్రైబల్ వెల్ఫేర్ గరల్స్ కాలేజీ లో 119 విద్యార్థుల గాను 113 మంది హాజరు కాగా ఆరుగురు విద్యార్థులు హాజరు కాలేదు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని కస్తూరిబాయ్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ట్రైబల్ వెల్ఫేర్ బాలురు కళాశాల, ట్రైబల్ వెల్ఫేర్ బాలికల కళాశాల విద్యార్థులు రెండు సెంటర్లలో హాజరు కావడం జరిగింది. పరీక్ష కేంద్రాల పైన వైద్య శిబిరంతోపాటు మంచినీటి వసతి ఏర్పాటు చేశారు.









# సెంట్రల్ లైటింగ్ సిస్టం పనుల్లో కదలిక

**100 ఫీట్ల రోడ్డుకు మార్కింగ్ చేసిన**

**ఆర్ అండ్ బి అధికారులు**

**18 కోట్ల నిధుల కేటాయింపు**

**త్వరలో ప్రారంభం కానున్న పనులు**

**సంవత్సర కాలంలో పూర్తి చేస్తాం**

**ఆర్అండ్‌బిఏ ఈ నవీన్ రెడ్డి**



గణపురం మార్చి 05 మేజర్ న్యూస్ సూర్య : ప్రతిష్టాత్మకంగా గణపురం మండల కేంద్రంలో చేపట్టనున్న సెంట్రల్ లైటింగ్ సిస్టం రోడ్డు వెడల్పు పనుల్లో కదలిక మొదలైంది. బుధవారం ఘనపురం మండల కేంద్రంలో ఆర్ అండ్ బి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కింగ్ పనులు ప్రారంభమయ్యాయి. సెంట్రల్ లైటింగ్ సిస్టం రోడ్డు వెడల్పు పనులకు ఆర్ అండ్ బి అధికారులు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా 50 ఫీట్ల వెడల్పుతో మార్కింగ్ చేశారు. ఆర్ అండ్ బి ఏఈ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో కొలతలు పూర్తి చేశారు. సుమారు 18 కోట్లతో



సెంట్రల్ లైటింగ్ సిస్టం రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్నాయి. త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు ఎఈ నవీన్ రెడ్డి తెలిపారు. శ్రీ వెంకటేశ్వర నిర్మాణ కంపెనీ ఆధ్వర్యంలో పనులు ప్రారంభించి సంవత్సర కాలంలో పూర్తి చేస్తామని నవీన్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ శ్రీ వెంకటేశ్వర నిర్మాణ కంపెనీ సిబ్బంది సిబ్బంది ఉన్నారు.





**వేములవాడలో జరిగే డిహెచ్ పిఎస్ రాష్ట్ర సమావేశాలను**

## జయప్రదం చేయాలి

### మండల కేంద్రంలో కరపత్రాల ఆవిష్కరణ

గణపురం రూరల్, మార్చి 5 మేజర్ న్యూస్ సూర్య: మార్చి 11, 12 ,13, తేదీల్లో వేములవాడలో నిర్వహించే దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమావేశాలను విజయవంతం చేయాలని డిహెచ్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాసపల్లి భద్రయ్య విజ్ఞప్తి చేశారు. బుధవారం గణపురం మండల కేంద్రంలో వేములవాడ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ హక్కుల సాధన కోసం డిహెచ్ పిఎస్ నిర్వహిస్తున్న రాష్ట్ర సమావేశాలకు కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశాల్లో అన్ని విషయాలపై సమగ్ర చర్చ జరగనుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కట్ల శంకరయ్య, చిలివేరు ఉదయాకర్, ఎల్కేటి సాంబయ్య, అమృత రాజేశ్వరి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదుగురికి సమాజసేవ శిక్ష

వరంగల్ లీగల్: మార్చి 5:మేజర్ న్యూస్ (సూర్య): మద్యం సేవించి వాహనాన్ని నడిపిన కలకొట్ల కళ్యాణ్, గోవిందా రాజు, గన్నారపు శివకుమార్, కన్నెబోయిన నాగరాజు, జరుపుల బాలు లకు రెండు రోజులు సమాజ సేవ చేయాలని శిక్ష విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి కే.రాజశేఖర్ రెడ్డి బుధవారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలాఉన్నాయి. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో సోమ,మంగళ వారాల్లో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులకు దొరికిపోయారు.శ్వాస పరీక్ష నిర్వహించిన అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు బుధవారం కోర్టులో హాజరు పరిచారు.విచారణ అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం మోటారు వాహన చట్టం ప్రకారం నేరంగా పేర్కొంటూ రెండు రోజులు సమాజ సేవ చేయాలని న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి. కుమార్ సదరు వ్యక్తులను కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి విధించిన శిక్షను అమలుపరిచే క్రమంలో ఆ వ్యక్తులను కాజీపేట సర్కిల్ మున్సిపల్ కమీషనర్ ముందు హాజరు పరిచారు.

### రోడ్డు ప్రమాదంలో కాంట్రాక్టు లైన్ మెన్ మృతి



గీసుగొండ మార్చ్ 5 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రానికి చెందిన కాంట్రాక్ట్ కరెంట్ లైన్ మెన్ కుమ్మరి రమేష్ మరియపురం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విద్యుత్ పనులకోసం వెళుతుండగా తన వెంట తీసుకెళ్లిన కరెంట్ పైపు,గొడ్డలి బైక్ టైర్ లో పడటంతో బైక్ అదుపు తప్పి విద్యుత్ స్తంభానికి బలంగా ఢీకొనడంతో లైన్ మెన్ రమేష్ అక్కడికక్కడే మృతి చెందాడని స్థానికులు తెలిపారు.అందరితో కలివిడిగా ఉంటూ,నవ్వుతూ పలకరించే రమేష్ అకాలమరణం అందరిని కలచివేసింది.



### ప్రశాంతంగా ప్రారంభమైన

## ఇంటర్మీడియట్ పరీక్షలు

మల్హర్, మార్చి 05 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తాడిచెర్ల జూనియర్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ సెంటర్ ఏర్పాటు చేసింది. విద్యాశాఖాధికారులు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. మొదటి రోజు కావడంతో విద్యార్థులు పరీక్ష సెంటర్లకు ముందుగానే చేరుకున్నారు. పరిక్ష కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. పరిక్ష కేంద్రానికి వంద మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ విధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 128 మంది విద్యార్థులకు గాను 114 మంది విద్యార్థులు హజరై మిగతా 14 మంది గైర్హాజర్ అయినట్లు తెలిపారు. పరిక్ష కేంద్రాన్ని జిల్లా నోడల్ అధికారి వెంకన్న పర్యవేక్షణ చేశారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రం వద్ద పోలీసుల డేగ కన్ను

### పోలీసుల ముమ్మర తనిఖీలు



గోవిందరావుపేట, మార్చి 5 (మేజర్ న్యూస్ సూర్య): ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న నేపద్యంలో పసర పోలీసులు అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం పసర ఎస్ఐ అచ్చ కమలాకర్ పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించి, కళాశాల చుట్టూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చుట్టూ 100 మీటర్ల జన సమూహం లేకుండా భద్రత చేపట్టారు. పరీక్షా కేంద్రంలోకి వెళ్లి విద్యార్థులను సెల్ ఫోన్లు, చేతి గడియారాలు, లాంటి పరికరాలు లోనికి తీసుకొని వెళ్లకుండా చెక్ చేసి పంపించారు, పరీక్ష కేంద్రం వద్ద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రత్యేక దృష్టి సారించారు. ముందస్తుగా గ్రామంలో జిరాక్స్ సెంటర్లు బంద్ చేయించారు. పరీక్షా కేంద్రం వద్ద పసర సెకండ్ ఎస్ఐ ఎర్రయ్య, పోలీసు సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు. స్థానిక ఎమ్మార్వో సృజన్ కుమార్ పరీక్షా కేంద్రంలో తనిఖీలు చేశారు.



# ధ్యానోత్సవం కరపత్రం ఆవిష్కరణ




**మూడు రోజుల ఉచిత ధ్యాన శిక్షణను సద్వినియోగం చేసుకోండి**

**ఏటునాగారం సి.ఐ. అనుముల శ్రీనివాస్ ఎస్ఐ తాజుద్దీన్**

ఏటూరునాగారం.మార్చి 5.మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండల కేంద్రంలో శ్రీ సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో హార్ట్ ఫుల్ నెస్ సంస్థ మరియు శ్రీ రామచంద్ర మిషన్ సహకారంతో ఏటూరునాగారం సాయిబాబా దేవాలయంలో మార్చి 8,9,10.తేదీలలో సాయంత్రం 6.30 నిముషాలనుండి 7.30నిముషాలవరకు ధ్యానం తో పాటు యోగ ఉచిత శిక్షణ శిబిరం సందర్భంగా కరపత్రమును ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్ తో పాటు ఎస్ఐ తాజుద్దీన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మన శరీరాన్ని గాని మనసుకు గాని యోగ మరియు ధ్యానము అత్యవసరమని తెలియపరచడం జరిగింది. ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ తనకి ఈ సంస్థ పై పూర్తి గా అవగాహన ఉంది అని మరియు తను ఒక నెల రోజులు కన్హా శాంతి వనంలో ఆనందంగా గడిపారని తెలియపరిచారు.. సాయిబాబా దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ సాయిబాబా దేవాలయంలో ఉచిత శిక్షణ శిబిరంలో భాగంగా ప్రాణాయామం ముద్రలు ఒత్తిడిని తగ్గించుకునే విధానాలు విధానాలపై ప్రత్యేక శిక్షణ ఉంటుందని కాబట్టి ప్రతి ఒక్కరు



కూడా ఈ మూడు రోజులు పాటు పాల్గొని ఈ సదా అవకాశాన్ని ఉపయోగించుకోగలరు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అబ్జల్ పాషా, దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ పర్వతాల కుమార్ స్వామి, కార్యదర్శి బస్సు సతీష్ కుమార్, కోశాధికారి చిందుకూరు వెంకట్రావు, ములుగు జిల్లా కోఆర్డినేటర్ ఓ. శ్రీనివాస్, అబ్బోజు రాజేంద్ర చారి, సి సుహాసిని, పి నరేష్, గంగాధర చారి తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన తహశీల్దార్

తాడ్వాయి మర్చి 05మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని డిప్యూటీ తాహసిల్దార్ సురేష్ బాబు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. బుధవారం నుంచి ప్రారంభం అయ్యాయి. కళాశాలలోని అన్ని గదులలో సౌకర్యాలు తాగునీరు, కరెంట్, పారిశుద్యం ఏవిదంగా ఉందో చూశారు. మెడికల్ కిట్లు అందుబా టులో ఉన్నాయా? మెడికల్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## నిరు పేద కుటుంబంకు ఆర్థిక చేయూత

మంగపేట, మార్చి 05, సూర్య(మేజర్ న్యూస్): మండలంలోని రమణక్క పేటలో గల నిరుపేద కుటుంబంకు చెందిన తెల రమణ (45) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగా స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న శ్రీ రామ కృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ నాగ రమేష్ బుధవారం జరిగిన దశ దిన కర్మలకు ఆర్ధిక సహాయం అందించి అండగా నిలిచారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

నెక్కొండ మార్చి 5: నెక్కొండ మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ బాలుడు మృత్యువాత పడ్డాడు. నెక్కొండ ఎస్సై మహేందర్ కథనం ప్రకారం... నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఎలక్ట్రీషియన్ మదర్ కుమారుడు సాజిత్ నెక్కొండలోని ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. స్కూటీ పై పాఠశాల నుండి వస్తున్న క్రమంలో నెక్కొండ మండలం వెంకటాపురం కు చెందిన సంతు మరో వ్యక్తితో కలిసి షైన్ బండి పై వెంకటాపురం వైపు వెళ్తూ ఢీకొట్టాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సాజిదును నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



రేగొండ, మార్చి 05, మేజర్ న్యూస్(సూర్య): ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి జారీ పడి గీత కార్మికు డికి తీవ్ర గాయాల య్యాయి.ఈ ఘటన బుధవారం సాయంత్రం మండల కేంద్రంలో చోటు చేసుకుంది.తోటి గీత కార్మికుల వివరాల ప్రకారం.. రేగొండ మండల కేంద్రానికి చెందిన గండి సదయ్య (69) అను గీత కార్మికుడు రోజుమాదిరిగానే వృత్తిలో భాగంగా బుధవారం సాయంత్రం జగ్గయ్యపేట రోడ్డులో ఉన్న తన తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్నాడు. ఈ క్రమంలో గుయ్యి,మోకు ఒక్కసారిగా జారడంతో పై నుండి జారి పడగా గీత కార్మికుడి తలకు,చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. తోటి గీత కార్మికులు చూసి సదయ్యను 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం పరకాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# సీనియర్ బాల్ బ్యాట్మెంటన్ రాష్ట్రస్థాయిలో భూపాలపల్లి జట్టు ప్రతిభ

**బహుమతి పొందిన జట్టుకు శుభాకాంక్షలు తెలిపిన**

**జిల్లా క్రీడా అధికారి రఘు**

**మరోసారి సత్తా చాటిన భూపాలపల్లి జట్టు**

గణపురం మార్చి 05 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సీనియర్ 45 సంవత్సరాల బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో భూపాలపల్లి జట్టు సత్తా చాటింది. బాల్ బాడ్మింటన్ టోర్న మెంట్ ఫ్రెండ్స్ క్లబ్ చొడవరం ఆధ్వర్యంలో చోడవరం లో ఈనెల 1,2, రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహించగా భూపాలపల్లి జిల్లా బాల్ బాడ్మింటన్ జట్టు హైద్రాబాద్ జట్టుతో హేరా హోరి పోరాడి రెండు జట్లు సమవుజ్జీలుగా నిలిచారు. రన్నర్స్ గా గెలిపొందారు. భూపాలపల్లి జట్టు కెప్టెన్ మాడిశెట్టి రవిందర్ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభకనబరిచిన భూపాలపల్లి జట్టు సభ్యులు అమద్ పాషా, సదయ్య వెంకన్న శ్రీనివాస్, ఐలయ్య, కుమార్ లు తొలసారిగా ఈ విజయాన్ని సాధించారు. విచేతలకు ఆంధ్రప్రదేశ్ చోడవరం ఎమ్మెల్యే సూర్యన నాగ సన్యాసిరాజు చేతుల మీదుగా షీల్ తో పాటు నగదు రూ. 8 వేలు భూపాలపల్లి జట్టుకు అందజేశారు.విజేతలుగా నిలిచిన భూపాలపల్లి జట్టుకు జిల్లా క్రీడా అధికారి చిర్ర రఘు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన జట్టుకు భూపాలపల్లి జిల్లా' బాల్ బాడ్మింటన్ అధక్షులు తిరుపతి, కారిదర్శి సాంబయ్య, కోశాధికారి, రవిందర్, గణపురం





మండల అధ్యక్షుడు మోట పోతుల చందర్ గౌడ్ క్రీడాకారులు సతీష్ మల్లేష్, శంకర్, రాజు కానిస్టేబుల్ సతీష్ గుండెబోయిన తిరుపతి, దుర్గయ్య, రవి, బుచ్చిరెడ్డి, వీర స్వామి అభినందనలు తెలిపారు.

# ఎస్ఎస్ సి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టండి

**పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికారాలకు అనుమతి లేదు**

**పరీక్షలు జరిగే ప్రదేశాలలో జిరాక్స్ సెంటర్ లను మూసివేయాలి**

**జిల్లాలో 21పరీక్ష కేంద్రాలు ఏర్పాటు**

**పది వార్షిక పరీక్షలకు 3134 మంది విద్యార్థులు**

**అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి**

ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 5 (మేజర్ న్యూస్): జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి. సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, పోస్టల్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు 21 సెంటర్లలో మొత్తం 3134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు అయన పేర్కొన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున సిట్టింగ్ స్క్వాడ్ లు, అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. అదేవిదంగా ఏర్పాటు చేసే 2 రూట్లలో రూట్






అధికారులను కేటాయించామని వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ముందుగా శిక్షణ ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను ముందుగా మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా పరీక్ష కేంద్రాలలో నిరంతర విద్యుత్, తాగునీరు ఉండేలా చూడాలని మూత్రశాలల సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్షా కేంద్రాలకు తరలించాలని అన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆయన కోరారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో తప్పక బందోబస్తు నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లో ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్ లను నియమించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అన్నారు. అదేవిదంగా పరీక్షా కేంద్రాల్లో ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని, అలాగే విద్యార్థులకోసం ఎస్ఎస్సి ఎగ్జామ్స్ ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పని తీరును ఎప్పడికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిష్నల్ ఎస్.పి. సదానందం, డిఎం హెచ్ఓ గోపాల్ రావు, విద్యుత్ శాఖ డిఈ నాగేశ్వర రావు, ఏఎంవిఐ వినోద్ రెడ్డి, ఆర్టీసి కంట్రోల్ మోహన్, ఎస్టిఓ సురేష్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సురేందర్, ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణాధికారి జయదేవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధిక లోడ్ తొ ఇసుక అక్రమంగా తరలింపు

**ఓవర్ లోడ్ లారీ పట్టుకున్న అధికారులు**



ఏటూరు నాగారం మార్చి 05 మేజర్ న్యూస్ సూర్య: అధిక లోడ్ తొ ఇసుక అక్రమంగా భద్రాద్రి కొత్త గూడెం నుండి తరలిస్తుండగా ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోని చిన్న బోయినపల్లి లో రెవెన్యూ అధికారులు జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్. పోలీస్ సిబ్బంది లక్ష్మన్నాయక్ లక్ష్మాన్ నాయక్.ఓవర్ లోడ్ లారీ పట్టుకున్నారు. ముందుగా వే బ్రిడ్జి వద్ద తూకం వేయగా అధిక లోడింగ్ గుర్తొచిన అధికారులు లారీ నీ అదుపులోకి తీసుకుని ఉన్నత అధికారులకు సమాచారం అందించి లారీ నీ స్థానిక ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్ కి తరలించారు.ఇసుక తరలింపులో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ. పోలీసు సమిష్టిగా ఔట్ చెక్ పోస్ట్ చిన్న బోయినపల్లి వద్ద ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. అక్రమార్కుల గుండెలో రైళ్ళు పరిగెడుతున్నాయి. అధికారులు సమన్వయంతో పని చేస్తు వరుస తనిఖీలు చేయడం తొ అక్రమ ఇసుక తరలింపు కొంత తగ్గు ముఖం పడుతుంది నీ ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

# చెక్ డ్యామ్ నిర్మాణాలు చేసి నీటిని ఒడిసి పట్టాం

**గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడ్డారు**

**రాజకీయ దుర్బుద్ధితో సొంత డబ్బా కొట్టుకుంటున్న దయాకర్ రావు**

**ఫోన్ చేసి నీటి సమస్య తొలగించినట్టు డప్పు కొట్టుకోవడం సిగ్గుచేటు**

**కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు**

వర్ధన్నపేట,05మార్చి(మేజర్ న్యూస్ సూర్య);రైతుల పంట పొలాలు సాగునీటిని అందించేందుకు నియోజకవర్గం వ్యాప్తంగా చెక్ డ్యామ్ నిర్మాణాలు చేసి నీటిని ఒడిసిపట్టామని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు అన్నారు.బుధవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంఎంఆర్ పంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ప్రెస్ మీట్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడ్డారని ఆరోపణలు గుప్పించారు.దయాకర్ రావు రాజకీయ దుర్బుద్ధితోని ఫోన్ చేసి నీటి సమస్య తొలగించినట్టు డప్పు కొట్టుకున్నాడని ఎద్దేవా చేశారు.సొంత పొలంలో నీళ్ళు చూడటం కోసమే దయాకర్ రావు పర్యటన చేశాడని ఇలాంటి నీచ రాజకీయాలు చేయడం దయాకర్ రావుకు కొత్తేమి కాదని అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు కఠోర శ్రమ వల్ల నీళ్ళు వచ్చాయి తప్పా,దగాకోరు దయాకర్ రావు ఫోన్ కాల్ వల్ల కాదని తెలిపారు.

**రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**

కోనారెడ్డి చెరువును సొంత నిధులతో ఎమ్మెల్యే నాగరాజు పునర్నిర్మించారని, దయాకర్ రావు మతి భ్రమించి ప్రతిదీ రాజకీయ స్వార్థంతో చూస్తున్నారని మండిపడ్డారు.రైతును రాజును చేయటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,ప్రతి మినిట్ అధికారులతో మాట్లాడి ప్రతి గ్రామానికి నీళ్ళు వచ్చేలా ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు కృషి చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే నాగరాజును విమర్శించే నైతికత బిఆర్ఎస్ నాయకులకు లేదని అన్నారు.ఖబడ్దార్ బిఆర్ఎస్ నాయకులరా ఖబడ్దార్ అని హెచ్చరించారు.తెలంగాణ అభివృద్ధి కోసమే సీఎం డిల్లి వెళుతున్నారని ఢిల్లీ వెళ్ళడాన్ని కూడా బిఆర్ఎస్ బీజేపీ నాయకులు వక్రీకరించి అసత్య ఆరోపణలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు.10 ఏండ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రజలకి చేసింది ఏం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ని బద్నాం చేసే కార్యక్రమాలకి స్వస్తి పలకాలని దయాకర్ రావును హెచ్చరిస్తున్నామన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు,వర్ధన్నపేట, ఐనవోలు, పర్వతగిరి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,సమ్మెట మహేష్ గౌడ్, జాటోత్ శ్రీనివాస్ నాయక్,పట్టణ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న,తాల్లపెల్లి యాదగిరి,గుంటి కుమారస్వామి, శ్రీధర్,అక్బర్,కీమా నాయక్, తదితరులు పాల్గొన్నారు.





# ట్రాన్స్ జెండర్ జల్సా ఫంక్షన్ హాజరైన కాంగ్రెస్ నాయకులు

ఏటూరునాగారం. మార్చి 5మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండల కేంద్రంలోని అరుణ ఫంక్షన్ హాల్లో ట్రాన్స్ జెండర్స్ ఈసం హిందు గారి ఆధ్వర్యంలో జల్సా ఫంక్షన్ కార్యక్రమము నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి చిటమట రఘు గారి అధ్యక్షతన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరైనారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్నె సత్యం,ఎస్టీ సెల్ అధ్యక్షుడు చెల వినయ్,కురుశం మహేష్,కుక్కల రాములు, మండల సహాయ కార్యదర్శి ఈసం జనార్దన్, మండల ఎస్టీ సెల్ సహాయ కార్యదర్శి సోనప కిరణ్ ,భద్రయ్య సాయిబాబా దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాధనం వృధా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి

### బిజెపి మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు



గణపురం రూరల్ మార్చి 05 మేజర్ న్యూస్ సూర్య: ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లొ చేరిన10 మంది ఎమ్మెల్యే ల పై అనర్హత వేటు వేయకూడదని సుప్రీంకోర్టు లాయర్లకు 22 లక్షల లు ఫీజుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న ప్రజాధనాన్ని తన పార్టీ కోసం వాడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలుకు నిధులు లేవంటూ ప్రజా ధనాన్ని పార్టీ కోసం వాడుతున్నారని వారిపై అనర్హత వేటు పడితే నష్టం ప్రభుత్వానికా లేక పార్టీ కా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా ఉన్నారు.

# జిన్నింగ్ మిల్లులో అగ్ని ప్రమాదం



## ప్రమాదమా.... పన్నాగమా..?

కాటారం, మార్చి 05, మేజర్ సూర్య న్యూస్: రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రుద్ర కాటన్ మిల్లులో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం బుధవారం రోజున రుద్ర జిన్నింగ్ మిల్లులోని మిషన్ లో అకస్మాత్తుగా మంటలు రావడంతో అక్కడ నిల్వచేసిన పత్తికి అంటుకొని మంట లు చెలరేగాయి. అక్కడే ఉన్న సిబ్బంది ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో వెంటనే ఫైర్స్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను పూర్తిగా అర్పేశారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. మండలంలో రెండు పత్తి మిల్లులు ఉండగా గత జనవరి నెలలో మీనాక్షి జిన్నింగ్ మిల్లులో అగ్ని ప్రమాదం సంభవించింది. తాజాగా రుద్ర జిన్నింగ్ మిల్లులో అగ్ని ప్రమాదం సంభవించడంతో ఇది ప్రమాదమా.... లేక పన్నాగమా? అని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రమాదాల వెనుక ఇన్సూరెన్స్ డబ్బులు పొందడం కోసమా, సీసీఐకి శతగోపం పెట్టడం కోసమేనా అని అనుమానాలు ఉత్పన్నమవుతున్నాయి. మిల్లులలో ఫైర్ సేఫ్టీ ఉన్నప్పటికీ కొనుగోలు చేసిన పత్తి అగ్నికి ఆహుతి కావడం వెనుక అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



పత్తి మిల్లులో జరుగుతున్న అగ్ని ప్రమాదాలపై విజిలెన్స్ బృందాలతో పాటు పోలీసులు పూర్తిస్థాయిలో కూపి లాగితే అసలు విషయాలు అవకాశాలు మెండుగా ఉన్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

# అనుమతుల పేరుతో అడ్డగోలుగా ఎర్ర చెరువులో మట్టి తవ్వకాలు

### పరిమితికి మించి తవ్వకాలపై చర్యలేవి??

### అధికారులు ఆఫీసులకే పరిమితం

. కాటారం, మార్చి 05, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలోని ఆదివారం పేట శివారులోని ఎర్ర చెరువులో అడ్డగోలుగా మట్టి తవ్వకాలు యదేచ్ఛగా సాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా చెరువుల్లో భారీ గోతులు పెడుతూ చిన్నభిన్నం చేస్తున్నారు. చెరువుల్లో జరిపిన తవ్వకాలతో ఏర్పడిన గుంతల్లో పడి మనుషులు, పశువులు ప్రమాదానికి గురై మృత్యువాత పడుతున్నాయి. తవ్వకాల వెనుక బడ కాంట్రాక్టర్ ఉండడం తో అధికారులు ఇటువైపు చూసే సాహసం చేయడం లేదు. ఇరిగేషన్ తోపాటు , మండలం లో శాంతి భద్రత తో ఓపాటు సమాజంలో ఎక్కడ అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ లో పెట్రోలింగ్ పోలీస్ తో పాటు వీరికి తోడుగా ఎస్ఓటి పోలీసులు, సివిల్ డ్రెస్ లో ఇంటిలిజెన్సీ, పోలీసులు ఇలా మూడాంచలుగా పోలీసు వ్యవస్థ (నిఘ) దృష్టి సారిస్తున్నారు . అన్ని శాఖల అధికారులు కనీసం పరిశీలనకు రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.పూర్తి వివరాలకు వెళ్తే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ఆదివారం పేట గ్రామపంచాయతీ చెందిన




ఎర్ర చెరువులో ధన్వాడ - జాదరావుపేట రోడ్డు పనులు చేస్తున్న ఓ నిర్మాణ సంస్థ గత నెల రోజుల నుండి ఇష్టం వచ్చిన రీతిలో గోతులు తవ్వుతూ ఎర్ర మొరం ను తరలిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను పాతరెస్తూ కాంట్రాక్టర్ పెద్ద పెద్ద జేసిబి లతో టన్నులకొద్ది మొరం ను భారీ టిప్పర్ల ద్వారా తరలిస్తూ రోడ్డు నిర్మిస్తున్నాడు. ఎర్ర చెరువులో పరిమితికి మించి పదిరేట్లకు పైగా ఇప్పటికే మట్టి, గ్రావెల్ ను తవ్వేశారు. సుమారు పది అడుగులకు పైగా లోతు లో గోతులు పెట్టడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడ్డగోలు తవ్వకాలతో చెరువులో నుంచి నీరు పొలాలకు అందదని సుమారు 500 ఎకరాలకు సాగునీరు అందడం ప్రశ్నార్థకంగా మారుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

పరిమితికి మించి తవ్వకాలపై చర్యలు ఏవి...?

చెరువుల్లో తవ్వకాలకు సీనరేజీ మినహాయింపు తో ఇరిగేషన్ అధికారులు అనుమతులు ఇస్తున్నారు. ఎంత మేర ఎలా తవ్వాలో అనుమతి ఉత్తరాలలో ఇరిగేషన్ అధికారులు జారీ చేయాలి... ఈ ఉత్తర్వులు ఎలా అమలవుతున్నాయో ప్రతిరోజు ఇరిగేషన్ అధికారులు పరిశీలించాల్సి ఉండగా ఆ విధంగా చేయడం లేదని విమర్శలు ఉన్నాయి. కాటారం మండలం ఆదివారం పేట శివారులోని ఎర్ర చెరువులో ఇరిగేషన్ అధికారులు రోడ్డు నిర్మాణం కోసం మట్టి అనుమతులు పొందగా ఇప్పటికే 10 రేట్లు మించి మట్టి, గ్రావిల్ ను తరలించుకుపోయారని రైతులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్న, ప్రభుత్వ ఆదాయాన్ని తోడేసుకుంటున్న ఈ అక్రమ మట్టి వ్యవహారాన్ని సంబంధిత శాఖ అధికారులు అరికట్టాలని గ్రామ రైతులు కోరుతున్నారు....



## సమగ్ర కుటుంబ సర్వే డబ్బులను వెంటనే విడుదల చేయాలి

**పీఆర్టీయు కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గోపాల శ్రీధర్... ప్రధాన కార్యదర్శి బీరం జనార్దన్ రెడ్డి...**




కేసముద్రం,మార్చి 5, మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక,విద్య,ఉపాధి,రాజ కీయ కుల గణనలో పాల్గొన్న ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు వెంటనే డబ్బులు చెల్లించాలని పీఆర్టీయు టీఎస్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గోపాల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి బీరం జనార్దన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం గోపాల శ్రీధర్,బీరం జనార్దన్ రెడ్డి మాట్లా డుతూ..జిల్లా వ్యాప్తంగా ఎన్యూమరేటర్లు నవంబర్ 6 నుండి 28 వరకు ఇంటింటి సర్వే పూర్తి చేశారని, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో విధులు నిర్వహించిన ఎన్యూ మరేటర్లకు రూ.10 వేలు సూపర్వైజర్లకు రూ.12 వేల చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, సర్వే అనంతరం ఆన్లైన్ లో నమోదు చేసే డాటా ఎంట్రీ ఆపరేటర్లకు దరఖాస్తుకు రూ.30 చొప్పున చెల్లించాల్సి ఉందని తెలిపారు. కేసముద్రం మండలంలో ఎన్నిరేటర్లుగా 191 మంది, సూపర్వైజర్లు గా 18 మంది, డాటా ఎంట్రీ ఆపరేటర్లుగా 188 మంది పనిచేసి మూడు నెలలు గడిచినా ఇప్పటివరకు వారికి ఒక్క పైసా చెల్లించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్న తాధికారులు స్పందించి సర్వే చేసిన ఎన్యూ మరేటర్లకు, సూప ర్వైజర్లకు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు డబ్బులు చెల్లించాలని కేసముద్రం పీఆర్టీయు కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గోపాల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి బీరం జనార్దన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

## బాల్యమిత్రుని అంత్యక్రియలకు మిత్రుల చేయూత

**దహన సంస్కార ఖర్చులకు రూ.20 వేలు అందజేత**



కేసముద్రం,మార్చి 5, మేజర్ న్యూస్ (సూర్య): మృతిచెందిన తమ బాల్యమిత్రుని అంత్య క్రియల ఖర్చులకు రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేసి స్నేహానికన్న మిన్న లోకాన లేదురా.. అని నిరూపించిన ఆ మిత్రులు పలువురికి మార్గదర్శకంగా నిలిచారు. కేసముద్రం విలేజ్ కి చెందిన కొమ్ము సునీల్ అనారోగ్యంతో బుధవారం మృతిచెందగా విషయం తెలుసుకున్న కేసముద్రం విలేజ్ జడ్పీ హైస్కూల్ 2006-07 ఎస్ఎస్సీ బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు తమ మిత్రుడు సునీల్ దహన సంస్కారాల ఖర్చులకు రూ.20 వేలు అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమం లో టెన్త్ క్లాస్ మేట్స్ కొమ్ము నరేష్, నారబోయిన సురేష్, గుండు నగేష్, మడిపెద్ది వెంకటేష్, జలిగల శ్రీకాంత్, కొమ్ము శైలజ, గద్దల రాము, పందుల సురేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి



**అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**

**జడ్పిహెచ్ఎస్ లో నూతన సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించి**

**విద్యార్థులకు ట్యాబ్లు, బై సైకిల్ పంపిణీ**

డోర్నకల్ మార్చ్05: మేజర్ న్యూస్ (సూర్య)ద్యార్థులు ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. బుధవారం డోర్నకల్ మండల కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బండి నరసింహారావు ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అంద్రు రవీందర్ రెడ్డి, మండల విద్యాధికారి ఆంబోతు లక్ష్మనాయక్, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ చుండూరు సుధాకర్ లతో కలిసి నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ప్రారంభించి,విద్యార్థులకు 25 ట్యాబ్లను,10 బైసైకిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని బోధించే అనుభవం ఉన్న ఉపాధ్యాయులు ఉంటారు అని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఓ లక్ష్యంతో ఉన్నత శిఖరాలకు చేరాలని ఆయన అన్నారు. ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఎన్నో వినతుని ప్రయోగాలు తయారుచేసి వారిలో ఎక్కువ మంది ఇంగ్లీషులో అనర్గళంగా మాట్లాడడం తనకు ఎంతో సంతోషం కలిగించిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు కృపాకాంత మంజులత,అనిత, దమయంతి, వసంత రాణి, సమీత ,శ్యామల మాలతి, ప్రశాంతి, శేషు కుమారి, అప్పి రెడ్డి, శంకరయ్య, శ్రీనివాస్, శంకర్ ,రవికుమార్, రమేష్, సాయాబ్ అలీ, బిచ్చ నాయక్, వెంకటేశ్వర్లు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు

# ఎల్ఆర్ఎస్ పై 25శాతం రాయితీ

**- మార్చి 31 గడువు.. దరఖాస్తు దారులకు ప్రభుత్వ ఆఫర్**

**- మరిపెడ మున్సిపల్ కమిషనర్ కే.నరేష్ రెడ్డి**



మరిపెడ,మార్చి 05,మేజర్ న్యూస్(సూర్య):నిర్ణిత గడువులోగా దరఖాస్తు దారులు ఎల్ ఆర్ ఎస్ చెల్లించే వారికి మొత్తంపై 25 శాతం మినహాయింపు వర్తిస్తుందని మరిపెడ మున్సిపల్ కమిషనర్ కే. నరేష్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఆయన మరిపెడ మునిసిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.మరిపెడ మునిసిపాలిటీ పరిధిలో మొత్తం 1248 దరఖాస్తులు నమోదు కాగా,ఒకరు ఎల్ ఆర్ఎస్ కట్టినట్లు తెలిపారు. మిగతా వారు మార్చి 31లోగా ఎల్ ఆర్ ఎస్ కట్టుకోవాలని సూచించారు.ఎల్ ఆర్ దరఖాస్తు దారుల కోసం మరిపెడ మునిసిపాలిటీలో స్పెషల్ డెస్క్ ఏర్పాటు చేశామని,12కౌంటర్లు ఉంటాయన్నారు.ఒక్కొ కౌంటర్లో 100 చొప్పున 1247దరఖాస్తుదారులకు కాల్ చేసి వారిని ఎల్ ఆర్ఎస్ కట్టుకునే విధంగా మొటివేట్ చేస్తామన్నారు.అంతే కాకుండా సందేహాలు ఉన్న వారు మునిసిపాలిటీలోని హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ రాయితీని దరఖాస్తు దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మల్లికాంబ మనోవికాస కేంద్రాన్ని సందర్శించిన బెటాలియన్ సిబ్బంది



వరంగల్ ప్రతినిధి, మార్చి5 మేజర్ న్యూస్(సూర్య)వరంగల్ జిల్లా లోని మామునూర్ బెటాలియన్ సిబ్బంది మల్లికాంబ మనోవికాస కేంద్రాన్ని సందర్శించారు.బుదవారం హన్మకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రాన్ని మామునూర్ నాలుగవ బెటాలియన్ కమాండెంట్ బి. రామ్ ప్రకాష్,అడిషనల్ కమాండెంట్ ఎం. ఐ. సురేష్ ఆదేశాల మేరకు అన్వువల్ రిఫ్రెషర్ కోర్స్ లో భాగంగా ఎఫ్ కంపెనీ అధికారులు మరియు సిబ్బంది హన్మకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రాన్ని సందర్శించారు.వారికీ నిత్యావసర వస్తువులు, పండ్లు, బియ్యం అందించారు.ఈ కార్యక్రమం లో ఎఫ్ కంపెనీ అర్ఐ పురుషోత్తం రెడ్డి , ఆర్ఎస్ఐ లు ప్రశాంత్,రుషికేష్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

### - మరిపెడలో ప్రథమ ఇంటర్ 485 విద్యార్థుల హాజరు



మరిపెడ,మార్చి 05,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని రెండు సెంటర్లలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి. బుధవారం ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష జరగా మొత్తం 531 మందికి 485మంది విద్యార్థులు పరీక్షకు హాజరైయ్యారు. మరిపెడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 279మందికి 247మంది హాజరవగా 32 మంది గైర్హాజరైయ్యారు.టీజీ మరిపెడ మోడల్ పాఠశాలలో మొత్తం 252 మందికి 238 మంది విద్యార్థులు హాజరవగా 14 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు.విద్యార్థులకు పరీక్ష కోసం అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

## అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు




మరిపెడ,మార్చి 05,మేజర్ న్యూస్(సూర్య):నాటు సారా తయారీకి వినియోగించే నల్లబెల్లం,పట్టిక తరలిస్తున్న ఇద్దరిపై అదే విధంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒకరిపై మరిపెడ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. ఎస్సై బొలగాని సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమచారం మేరకు బుధవారం మరిపెడ మండలంలోని గిరిపురం క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా బైకుపై ఇద్దరు వ్యక్తులు ప్రజల గుడుంబా తయారీకి,ఉపయోగించే నల్ల బెల్లం,పట్టిక పట్టుకొని వెళ్తుండగా వారిని పట్టుకుని వారి వద్ద నుండి ఒక్క క్వింటా నల్ల బెల్లం,10 కేజీల పట్టిక స్వాధీనం చేసుకోవటం జరిగిందని వాటి విలువ సుమారు రూ.11వేలు ఉంటుందన్నారు.ఈ మేరకు నల్లబెల్లం తరలిస్తున్న మరిపెడ మండలం దంటకుంట తండాకు చెందిన జర్పుల అఖిల్,పూసల తండాకు చెందిన భూక్య యోగిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అదే విధంగా ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ఖమ్మం జిల్లా తిరుమలాయిపాలెం మండలం బంధంపల్లి గ్రామానికి చెందిన పెరుమళ్ల నాగరాజుపై కేసు నమోదు చేసి నిందితుడిని తహసీల్దార్ వద్ద రూ.లక్ష పూచికత్ పై బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సతీష్ హెచ్చరించారు.

## డిగ్రీ ఫలితాలలో సత్తా చాటిన కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

### జిల్లాస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థినిలు







కేసముద్రం,మార్చి 5, మేజర్ న్యూస్ (సూర్య):కాకతీయ యూనివర్సిటీ మంగళవారం విడుదల చేసిన డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలలో కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి రాంక్స్ ని సాధించి సత్తా చాటారు.కేసముద్రం లో డిగ్రీ కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరంలోనే బీఎస్సీ గ్రూప్ కి చెందిన జమ్ముల ఉమా భార్గవి 8.43, ఎర్రబోయిన సౌజన్య 7.50, వెలిశోజు అమ్ములు 6.9 జీపీఏ సాధించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వన్నె తెచ్చారు. కాగా ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు,అధ్యాపకులు అభినందించారు.

# ఇంటర్ పరీక్షలు ప్రారంభం







కమలాపూర్ మార్చ్ 05 మేజర్ న్యూస్ సూర్య :- హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల,తెలంగాణ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ, ఎం జె పి బాలుర,బాలికల కళాశాలలు ఉన్నాయి. ఐదు కళాశాల విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ మోడల్ స్కూల్ లను సెంటర్ లు గా చేసి పరీక్షలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ మోడల్ స్కూల్ సెంటర్ లో 271 మంది విద్యార్థులకు గాను 261 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా పది మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదని, ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్ లో 269 మంది విద్యార్థులకు గాను 253 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యారని ఆరుగురు విద్యార్థులకు పరీక్షలకు హాజరు కాలేదని చీఫ్ సూపరింటెండెంట్ లు అనిత, సరోజన తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించారు. పరీక్షలకు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన అనుమతించేది లేదన్న నిబంధనను తొలగించారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. విద్యార్థుల తల్లిదండ్రులు గంట ముందే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకున్నారు. విద్యార్థుల హాల్ టికెట్లను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే పరీక్ష కేంద్రాల్లోకి సిబ్బంది అనుమతించారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కమలాపూర్ సిఐ హరికృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల దూరంలో ఉన్న షాపులను పరీక్షలు ముగిసే వరకు మూసి వేయించడం జరిగిందని తెలిపారు. పకడ్బందీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

# కేంద్ర ప్రభుత్వ,వైఖరి పై వామపక్ష రైతు సంఘాల నిరసన

### వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాల దహనం



తొర్రూరు. మార్చి.5 మేజర్ న్యూస్ (సూర్య) కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం 2025 వార్షిక బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధుల కోత నిరసిస్తూ రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తొర్రూర్ లోని గాంధీ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించి,బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న, సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవిలు హాజరై మాట్లాడుతూ, మోడీ సర్కార్ పాలనలో వ్యవసాయరంగం రైతాంగం సమస్యల వలయంలో చిక్కుకున్నాయని అన్నారు. రైతాంగం మౌలిక సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుంటే మోడీ సర్కార్ మాత్రం రైతులను మోసం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం తెస్తానని రాతపూర్వక హామీని మోడీ తప్పారని వారు విమర్శించారు. సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్ కె.ఎమ్ )ఆధ్వర్యంలో జరుగుతున్న దశల వారి రైతాంగ పోరాటాలను చూసి భయపడుతున్న మోడీ సర్కార్ రైతు నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తుందని వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 6న జిల్లా కేంద్రంలో మార్చి 10 రాష్ట్ర కేంద్రంలో రైతాంగం వ్యవసాయ కార్మికులు కార్మికుల ఆధ్వర్యంలో జరుగు దేశవ్యాప్త నిరసనలు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ మిర్చి రైతులకు మద్దతు ధర ఇవ్వటంలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. రైతు రుణమాఫీ రైతు భరోసా వెంటనే పూర్తి చేసి భూభారతిని ప్రక్షాళన చేయాలని వారు కోరారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ వ్యతిరేక విధానాలను మానుకోకపోతే సమరసిల పోరాటలతో తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, సిపిఐ మండల నాయకులు గణపురం లక్ష్మణ్ సిపిఎం మండల కార్యదర్శి.ఎండీ యాకుబ్, ఏఐ యుకేఎస్ డివిజన్ అధ్యక్షులు ఉడుగుల రాములు, సోమిరెడ్డి వెంకట్ రెడ్డి గద్దల వెంకటయ్య దొడ్డ కేశవులు సెగ్గం యాకయ్య ధరావత్ దేవా జితేందర్ రెడ్డి మై పాషా వెంకటేశ్వర్లు, పత్తోజు భద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థినికి బండి సంజయ్ చేయూత



కమలాపూర్ మార్చ్ 05 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామనికి చెందిన ఎలుగం రాజు కుమార్తె ఎలుగం భార్గవి చిన్న తనం నుండి చదువులో అత్యంత ప్రతిభను కనబరుస్తుంది. తెలంగాణ మోడల్ స్కూల్లో అత్యధిక మార్కులతో బాసర ట్రిపుల్ ఐటీ లో ఫ్రీ సీటును పొందారు. ట్రిపుల్ ఐటీ లో భార్గవి మెకానికల్ ఇంజనీర్ పూర్తి చేసింది. ఈ నెల 2 వ తేదిన గేట్ పరీక్ష రాయాల్సి ఉంది. అంతలోనే ఊహించని విధంగా భార్గవి కి రోడ్డు ప్రమాదం లో కాలు విరిగింది. దీంతో భార్గవి గేట్ పరీక్ష రాయలేకపోయింది. ఉన్నత చదువులకు ఆన్లైన్ కోచింగ్ ద్వారా నేర్చుకోవాలని పట్టుదల తో ఉన్న భార్గవి కి భారతీయ జనతా పార్టీ భీంపల్లి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ తో కలిసి భార్గవి పరిస్థితిని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ భార్గవి కి లాప్ టాప్ (హెచ్ పి కంపెనీ ) అందించారు. ఈ సందర్భంగా ఎలగం భార్గవి కుటుంబ సభ్యులు బండి సంజయ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు భూపతి ప్రవీణ్, భీంపల్లి బూత్ అధ్యక్షులు వాసాల సత్తయ్య, సులుగూరి శ్రీనివాస్, కుర్మిండ్ల సంతోష్, ఎగ్గొజు శ్రీనివాస్, ఆకినపెల్లి రవీందర్, చింతల రంజిత్, ఎలుగం సారయ్య పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

### బిఆర్ఎస్ యువనేత మధుకర్ రెడ్డి

### మహబూబాబాద్ నియోజకవర్గాన్నిరోల్ మోడల్ గా దిద్దిన ఘనతశంకర్ నాయక్ దే



నెల్లికుదురుమార్చి 5మేజర్ న్యూస్(సూర్య) మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యేబానోతు శంకర్ నాయక్ కిఎమ్మెల్యే కోటాలోఎమ్మెల్సీ ఇవ్వాలని వావిలాల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ యూత్ నాయకులు సిరికొండ మధుకర్ రెడ్డి అన్నారు.బుధవారం విలేకరులతో మధుకర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మెచ్చిన నేతగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మహబూబాబాద్ నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దిన గొప్పవ్యక్తిత్వంఉన్న వ్యక్తి శంకర్ నాయక్ అని అన్నారు.అభివృద్ధి చేసిన వ్యక్తికి ఎమ్మెల్యేకోటాలోఎమ్మెల్సీపదవిఇవ్వాలనిఅన్నారు. మహబూబాబాద్ జిల్లాఏర్పాటులోశంకర్ నాయక్ కీలక పాత్ర పోషించారని అన్నారు. మహబూబాబాద్ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకుగవర్నమెంట్ మెడికల్ కాలేజ్ రావడానికిశ్రమించారని,వ్యవసాయ రంగ అభివృద్ధికిహార్టికల్చర్ కాలేజ్ ఏర్పాటుచేశారని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో,నిధులు నియామకాలు,రోడ్లు,నీటి ప్రాజెక్టులుమారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేసినవ్యక్తికి ఎమ్మెల్సీ పదవిఇవ్వాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



నడి కూడ మార్చి 5 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని నడికుడ మండలం కౌకొండ జిల్లా పరిషత్ హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్ అన్నారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ ఉండదని విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపయోగపడతాయని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రమేష్,మనోహర్,లావణ్య ఉన్నతపాఠశాల ఉపాధ్యాయినులు సునీత,సఫీయాబేగం పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీ సోమేశ్వర ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



పాలకుర్తి మార్చ్ 05 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని జనగామ రూట్ శ్రీ సోమేశ్వర ఆటో యూనియన్ నూతన అధ్యక్షులుగా గిరగాని రవి గౌడ్, ఉపాధ్యక్షులుగా కాసరబోయిన నరేష్, కార్యదర్శిగా చిదురాల కృష్ణమూర్తి, కోశాధికారిగా పశులది శంకర్ లను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు మాట్లాడుతూ.. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# హసన్పర్తి పశు వైద్యాధికారి పై విచారణ





హసన్పర్తి, మార్చి 5, మేజర్ న్యూస్ (సూర్య). అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హసన్పర్తి మండల పశు వైద్యాధికారి డాక్టర్ క్రాంతి కుమార్ పై బుధవారం పశు వైద్యశాలలో అధికారులు విచారణ చేపట్టారు. పశు వైద్యాధికారి కొంతకాలంగా రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు, పశువుల డెలివరీకి, మందులు ఇచ్చినందుకు వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నాడని రైతులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు బుధవారం హసన్పర్తి పశు వైద్యశాలలో జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కే. విజయ భాస్కర్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి శ్రీనివాసులు విచారణ చేపట్టారు. రికార్డులను తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చిన రైతుల నుంచి వాంగ్మూలాలను సేకరించారు. వివరాలను అడిగి తీసుకున్నారు. వీరితోపాటు ఇంటలిజెన్స్ అధికారులు కూడా పశువైద్యాధికారిపై విచారణ చేపట్టారు. జిల్లా కలెక్టర్కు ఉన్నతాధికారులకు నివేదిక అందజేసి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న పశువైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అధికారులను కోరారు. అధికారిని వెంటనే విధుల నుంచి తొలగించి నూతన అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. విచారణ సమయంలో పశువైద్యాధికారి డాక్టర్ క్రాంతి కుమార్ లేకపోవడం గమనార్హం.

# పులిగిల్ల ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ





### మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు

నడికుడ మార్చి 5 మేజర్ న్యూస్ సూర్య:నడికుడ మండలం పులిగిల్ల ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం మండల విద్యాధికారి హనుమంతరావు సందర్శించడం జరిగింది. ప్రార్థన సమయంలో హాజరై ప్రార్థన విధానం పరిశీలించి ఉపాధ్యాయులను మరియు విద్యార్థులను అభినందించడం జరిగింది. అనంతరం పాఠశాలలోని ప్రతి క్లాస్ విద్యార్థుల ప్రతిభను ఎఫ్ ఎల్ ఎన్ ప్రగతిని పరిశీలించడం జరిగింది. అదేవిధంగా మధ్యాహ్న భోజనం వండుతున్న ప్రదేశాన్ని పరిశీలించి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. పాఠశాల మధ్యాహ్న భోజనం రికార్డులను విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల హాజరు పట్టికను మరియు విద్యార్థుల ప్రగతి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాధికారి హనుమంతరావు మాట్లాడుతూ పాఠశాల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు వంట వారికి పలు సూచనలు చేశారు పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి చదవడం రాయడం మరియు చతుర్విధ ప్రక్రియలు చేయడం వంటి సామర్థ్యాలను సాధించాలని తెలపడం జరిగింది.

## ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేసిన పిఆర్టియు నాయకులు



డోర్నకల్ మార్చి 05: మేజర్ న్యూస్ (సూర్య)నల్లగొండ,ఖమ్మం,వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి గత నెల 27న జరిగిన ఎన్నికల్లో పి.ఆర్.టి.యు అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి ఎన్నిక కావడం పట్ల పిఆర్ టియు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. డోర్నకల్ మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో టిఆర్టియు మండల అధ్యక్షులు ప్రభుదాస్ ఆధ్వర్యంలో సమావేశమైన పిఆర్ టియు సభ్యులు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా టిఆర్టియు జిల్లా కార్యదర్శి సిహెచ్ శ్రీధర్ మాట్లాడుతూ శ్రీపాల్ రెడ్డి విజయం ఉపాధ్యాయులందరి విజయమని అన్నారు. ఉపాధ్యాయులకు రావలసిన బెనిఫిట్స్ లను,చట్టసభల్లో శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయ గొంతుగా వ్యవహరించి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంకోసం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.శ్రీపాల్ రెడ్డి విజయం కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రభుదాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సీతారాములు, వినోద్ కుమార్,అంగోత్ రమేష్, బద్రీనాథ్,కమల, మండల ప్రధాన కార్యదర్శిలు రుద్ర రమేష్, రాష్ట్ర,జిల్లా, మండల టిఆర్టియు యూనియన్ బాధ్యులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.




కొత్తగూడ , మార్చి, 05 (మేజర్ న్యూస్ (సూర్య కొత్తగూడ మండలంలోని ఎంపియుపిఎస్ పాఠశాలలో విద్యార్థులుఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలను బోధించడం జరిగింది. పాఠశాలను అందంగా అలంకరించి తమ తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించారు. బుధవారం రోజున ఒక పండుగలా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవం లోహెడ్మాస్టర్,గాగౌతం,ఎంఈఓ గా సుమశ్రీ, ప్రేమ్ సంజయ్, పీటీలుగా బాధ్యతలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి స్థానిక ఎం ఈ ఓ గుమ్మడి లక్ష్మీనారాయణ హాజరై విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి లలిత మాట్లాడుతూ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి మోహన్ రమేష్ రాధిక భారతి శంకరయ్య భరత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రావు



పాలకుర్తి మార్చ్ 05 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం దర్దేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ ఏజెంట్ తాడెం సారయ్య కుమారుడు దినేష్ శివాణి ల నూతన దంపతులను పాలకుర్తి తాజా మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాస్ రావు ఆశీర్వదించారు. ఆయన వెంట అల్లాడి వెంకటేశ్వర్లు,దర్దేపల్లి బి ఆర్ యస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జలగం అంజయ్య,సీనియర్ రిపోర్టర్ చిట్యాల మధు,గర్వందుల మల్లేష్,పొడిశెట్టి యాకయ్య,ఇంతల కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీ రెడ్డి



పాలకుర్తి మార్చ్ 05 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం రాఘవపురం, లక్కినారాయనపురం, అయ్యగారిపల్లి, ఎల్లమ్మ గడ్డ తాండ, హాట్యా తండా, గ్రామాలలో ప్రమాదంలో గాయపడ్డిన కార్యకర్తల కుటుంబాలను పాలకుర్తి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. మరియు మృతుల బాధిత కుటుంబాలను వారి ఇంటికి వెళ్లి పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు ప్రఘాడసానుభూతిని తెలిపి తక్షణ ఆర్థిక సహాయలు అందజేశారు.ఆమె వెంట బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, తదితరులు, ఉన్నారు.

# వర్గీకరణ ద్వారా ఉపకులాలకు అన్యాయం జరుగుతుంది.





### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ

పరకాల రూరల్ మార్చి 5 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో లక్షడప్పుల వేల గొంతుకల కళా ప్రదర్శనకు ముందస్తుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో డప్పు ర్యాలీలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం పరకాల మండలం వెలంపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పెండల మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో డప్పు ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించకపోతే ఉప కులాలకు అన్యాయం జరుగుతుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పునరాలోచన చేసి జనాభా దామస్య ప్రకారంగా ఏబిసిలుగా కాకుండా ఏబిసిడిలుగా వర్గీకరణ చేస్తే మాదిగ మాదిగ ఉపకులాలకు 12 శాతం రిజర్వేషన్ వర్తిస్తుందని లేకపోతే ఉప కులాలకు అన్యాయం జరుగుతుందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వ స్పందించి సవరించకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామానడప్పు కళాకారుల ప్రదర్శన చేస్తూ రాబోయే రోజుల్లో స్థానిక సమస్య ఎలక్షన్లో ఓటు అనే ఆయుధంద్వారా కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు లేకుండా చేస్తామని త్వరలోనే లక్ష డబ్బులు వేయి గొంతులతుల కళా ప్రదర్శన కూడా హైదరాబాద్ మహానగరంలో ఉంటుందని కనుకమాదిగలు మాదిగ ఉపకులాలు గ్రామాలలో ర్యాలీలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి పెండల సురేష్ మాదిగ. బరిగల కృష్ణ మాదిగ.ఎంఆర్పిఎస్ నాయకులు వివిధ పార్టీలమాదిగరాజకీయ నాయకులు పెండల రవీందర్. పెండల శోభన్ .పెండల ఉదయ్. మచ్చ నవీన్. ఏకు రమేష్. చిలుకల లింగయ్య. ఎర్రోళ్ల సారయ్య. కేతపాక శంకర్. పూరెల్ల సూర్యం. ఏకు మల్లయ్య. మునిగాల అశోక్ .మచ్చ శ్రీధర్. కొయ్యడ సదయ్య మాదిగ.లు పాల్గొన్నారు.

# పద్మశాలి మహాసభ పోస్టర్ ఆవిష్కరణ





**- హలో పద్మశాలి ఛలో హైదరాబాద్**

**- పద్మశాలీ కార్మికులకు కరపత్రాలు పంపిణీ**

**- పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సీ.ఎ లో ఆల్ ఇండియా 35 వ ర్యాంకు సాధించిన సిరికి ఘన సన్మానం**

కమలాపూర్ మార్చ్ 05 మేజర్ న్యూస్ సూర్య :- ఈ నెల తొమ్మిదవ తేదీన హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న అఖిల భారత పద్మశాలి మహాసభ ను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం చేనేత కార్మికులకు, పద్మశాలి కులస్తులకు పిలుపునిచ్చారు. బుధవారం కమలాపూర్ మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం జిల్లా, రాష్ట్ర నాయకులు కార్మికులకు మహాసభ కరపత్రాలు పంపిణీ చేసి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు సభకు వేలాది గా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పద్మశాలి కులస్తుల సమస్యల సాధనకు, చేనేత రంగ అభివృద్ధి, భవిష్యత్తు రాజకీయాలపై నిర్వహిస్తున్న సభకు గ్రామాల్లో నుండి పద్మశాలి కులస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పద్మశాలీ ల సత్తా చాటాలని, సభకు వెళ్లేందుకు బస్సు సౌకర్యంతో పాటు భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సి.ఏ పరీక్షలో ఆల్ ఇండియా 35 వ ర్యాంకు సాధించిన పద్మశాలి ముద్దుబిడ్డ చేరాల సిరి సహస్ర ను పద్మశాలి కుల పెద్దలు ఘనంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, మండల అధ్యక్షులు బొప్ప శివశంకర్, జిల్లా మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, ఉపాధ్యక్షులు వెంగళ వేణుగోపాల్, మెండు రమేష్, దాసి శంకరయ్య, ఆడెపు శ్రీకాంత్, నాసని రాజు, ఆడెపు విజయ, బైరి సహదేవ్, పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

## పోగుల్లపల్లి జెడ్ పి హెచ్ ఎస్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



కొత్తగూడ, మార్చి 05 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్త గూడ మండలంలోని పోగుల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాలలో తాము చదివిన తరగతి గదులను సందర్శించి సంబరపడ్డారు. ఆనాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం ఎవరు ఎక్కడ స్థిరపడ్డారు, ఏమేమి చేస్తున్నారని ఒకరినొకరు ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రూప్ ఫోటోలు దిగి, సామూహిక భోజనాలు చేశారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించి, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, సారంగ పాణి,శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, లక్ష్మి నారాయణ లకు శాలువాలు, మెమెంటోళ్ళతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,బండి దామోదర్, పెండ్లి రాజ శేఖర్,ఎం.నరేష్, జితేందర్ రెడ్డి, రవి, రాజు, రాధిక,జ్యోతి దివ్య, రజిత లలిత, కవిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ ఫెస్టిసైడ్ సీడ్స్ షాపులను తనిఖీ చేసిన మరిపెడ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర.





నర్సింహుల పేట మార్చ్ 05 సూర్యా మేజర్ న్యూస్. ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ మరియు సీడ్స్ షాపులను తనిఖీ చేసిన మరిపెడ వ్యవసాయ సహాయ సంచారకులు విజయ్ చంద్ర. మండలంలోని నవ్య శ్రీ పెస్టిసైడ్స్ అండ్ ఫెర్టిలైజర్ సీడ్స్ మరియు తిరుమల ఫెర్టిలైజర్ పెస్టిసైడ్స్ సీడ్స్ పెద్దనాగరం, శ్రీ వెంకటేశ్వర అగ్రీ మాల్, నర్సింహుల పేట, భారతి ట్రేడర్స్, అగ్రో రైతు సేవా కేంద్రం ఎరువుల షాపులను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో లో భాగంగా స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్, లైసెన్సు మరియు యూరియా డిఎపి యొక్క గ్రౌండ్ బ్యాలెన్స్‌ను ఈ పాస్ స్టాక్ తో సరిగా ఉన్నాయో లేదో అని చెక్ చేశారు. ప్రతి ఒక్క డీలరు ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం మసులుకోవాలని లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎరువుల షాపులను హెచ్చరించారు. ఎవరైనా డీలర్లు రైతులకు యూరియాని గరిష్ఠ చిల్లర ధరకు మించి అమ్మినచో అటువంటి వారికి షోకాస్ నోటీసులు ఇస్తామని హెచ్చరించారు. ఎవరైనా డీలర్లు యూరియాని బ్లాక్ మార్కెటింగ్ సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి

# ఆదివాసీ మహిళా రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి -తుడుం దెబ్బ

కొత్తగూడ, మార్చి, 05 (మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంలో గాంధీనగర్ గ్రామంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ " కొత్తగూడ మండల అధ్యక్షుడు పూనేం సందీప్, ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య లు మార్చి 08, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా "ఆదివాసీ మహిళా రాష్ట్ర సదస్సును "విజయవంతం చేయాలనీ కర పత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షుడు పూనేం సందీప్ మాట్లాడుతూ ఆదివాసి హక్కుల పోరాట సమితి " తుడుం - దెబ్బ " ఆదివాసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో మార్చి 8, 2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆదివాసి మహిళ రాష్ట్ర సదస్సు ములుగు జిల్లా ఏటూర్ నాగారం కేంద్రంలో ఉదయం 11 గంటలకు "వై జంక్షన్ వద్ద ఉన్న కుమ్రం%శీ% భీం విగ్రహం " నుండి ఐటిడిఏ మీదిగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. అనంతరం సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుంది. సాయంత్రం 04:00 గంటలకు ఆదివాసి మహిళా సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక, ఆదివాసి మహిళా సంఘం ములుగు జిల్లా కమిటీ ఎన్నిక ఉంటుంది. అంతర్జాతీయ మహిళా సదస్సుకు ఆదివాసి ప్రజలు ఆదివాసి మహిళలు కార్యకర్తలు ఆదివాసి ఉద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళ శ్రామికులను గౌరవించిన రోజు, మహిళలకు పని గంటలు తగ్గింపు, ఓటు హక్కు కావాలని మహిళలపై అణిచివేతకు కారణమైన బూర్జువా వర్గ వారసత్వాన్ని పాలదోలండి అంటూ వేలాదిమంది మహిళలు వెలిగెత్తి చాటిన రోజు ఇతర చారిత్రాత్మక సంఘటనతో పాటు 146 మందిని కోల్పోయిన ట్రయాంగిల్ ఫ్యాక్టరీ దుర్ఘటనను స్మరించుకున్న రోజు ఆరోజు మార్చి 8, 1910 లో కోపెన్ హెగన్లో రెండో అంతర్జాతీయ సమావేశంలో ప్రముఖ కమ్యూనిస్టు యూదురాలు క్లారా జట్లిన్ కు మార్చ్ 8 ని అంతర్జాతీయతను కలిగి ఉందని మహిళల హక్కుల ఉద్యమాన్ని గౌరవించిందని మహిళల



విశ్వవ్యాప్త ఓటు హక్కును సాధించింది కావున ఆ రోజులు అంతర్జాతీయ శ్రామిక మహిళా దినం జరుపుకోవాలని ప్రతిపాదించింది. ఆమె ప్రతిపాదనను అందరూ ఆమోదించి ఇప్పటికీ 115 సంవత్సరాలు కావస్తున్నది. క్లారా జెట్కిన్ చేసిన ప్రతిపాదన ప్రకారం మార్చి 8, అంతర్జాతీయ మహిళాదినంగా నిర్ణయించబడింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మొదట 1911లో జర్మనీ,ఆస్ట్రియా, డెన్మార్క, స్విట్జర్లాండ్ లో జరుపబడింది.మనదేశంలో మహిళలు అత్యధికంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్నారు. రైతంగా, రైతు కూలీ మహిళలు తరతరాలుగా భూస్వామ్య దోపిడికి గురవుతున్నారు. మహిళలు అత్యధికులు రైతాంగ,శ్రామిక వర్గాలకు చెందినవారే.ప్రపంచ వ్యాప్తంగా ఐక్య రాజ్యసమితి ఆదివాసి మహిళల కోసం అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేయడం, భారత రాజ్యాంగంలో వివిధ రకాల నిబంధన ద్వారా స్త్రీలకు కొన్ని హక్కులు ప్రసాదించబడ్డాయి. మరోపక్క భారత రాజ్యాంగం ఆడ మగ సమానత్వాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తించింది. ఈ కార్యక్రమం లో తుడుం దెబ్బ మండల కమిటీ సభ్యుడు బీజ్జ సందీప్, సిద్దబోయిన కిషోర్, మోకాళ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించాలి: గోధుమల కుమార స్వామి.



పాలకుర్తి మార్చ్ 05 మేజర్ న్యూస్ (సూర్య) కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక రాష్ట్ర అధ్యక్షులు గోధుమల కుమారస్వామి అన్నారు.పాలకుర్తి మండల కేంద్రంలోని పంచ గుళ్ళ ఆవరణలో ఉద్యమకారుల సంఘం నియోజకవర్గం అధ్యక్షులు మూల ప్రభాకర్ గౌడ్, అధ్యక్షతన బుధవారం తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కుమారస్వామి హాజరై మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, ఫ్యామిలీ హెల్త్ కార్డ్ అందజేసి ఉద్యమకారులను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో, పాలకుర్తి నియోజకవర్గం ముఖ్య సలహాదారులు ఎడవెల్లి దండయ్య, పొలాస సోమయ్య, సింగ మహేందర్ రాజు, నియోజకవర్గ అధ్యక్షులు మూల ప్రభాకర్ గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ యాకన్న, పాలకుర్తి మండల అధ్యక్షులు నారగోని సోమన్న, దేవరుప్పుల మండల అధ్యక్షులు కత్తుల సుధాకర్, సాంస్కృతిక విభాగం ఇంచార్జి గుగ్గిల్ల ఎల్లన్న, మండల ప్రధాన కార్యదర్శి చిటూరు రామచంద్రు, ఆరూరి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు: ఎంపీడీవో వీరేశం

భీమదేవరపల్లి, మార్చి 05(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బుధవారం ఎంపీడీవో వీరేశం భూమి పూజ చేసి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. భీమదేవరపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు 460 దరఖాస్తు రాగా 160 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ గ్రామంలో ఇప్పటివరకు ఆరుగురి ఇండ్లకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. మిగిలినవి దశలవారీగా ప్రారంభిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. భీమదేవరపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేందర్, కాంగ్రెస్ నాయకులు పచ్చునూరి కరుణాకర్, డబ్బా శంకర్, తాళ్లపల్లి సదానందం, కుమారస్వామి తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టండి



### మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పల్లె పలకరింపు యాత్రలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ

శాయంపేట, మార్చి 5, మేజర్ న్యూస్ సూర్య : మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను వంచించి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి బొంద పెట్టాలని మండలంలోని నూర్జహాన్ పల్లె గ్రామంలో పల్లె పల్లె పలకరింపు యాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ పిలుపునిచ్చారు. బుధవారం నూర్జానపల్లి గ్రామంలో పల్లె పలకరింపు యాత్ర సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, 420 మోసపూరిత హామీలతో ఉన్న కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను చూపెడుతూ గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేశామని ఆందోళన చెందుతున్నారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకుంటామని, మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోసపోమని ప్రజల గ్రహించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంటక సమ్మయ్య, జర్పుల రాజు నాయక్, పోతుగంటి సుభాష్, రియాజ్, సాంబమూర్తి, శ్రీను, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాన్ని చేరాలంటేఏకాగ్రత తారక మంత్రం -ట్రైని ఐపీఎస్ మనన్ భట్



దామెర:సూర్య(మేజర్ న్యూస్)విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేరాలంటే ఏకాగ్రతతో చదవాలని అదేతారక మంత్రమని ట్రైనీ ఐపీఎస్ శ్రీ మనన్ భట్ విద్యార్థులకువివరించా రు.బుధవారం దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ జాగృతి దినోత్సవం సందర్భంగా సైబర్ నేరాలు,మాదక ద్రవ్యాల,వినియోగం పై నిర్వహించినఅవగాహ న సమావేశంలో దామెర పోలీస్ స్టేషన్ లో శిక్షణలో ఉన్న ట్రైని ఐపీఎస్ మనన్ భట్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సైబర్ నేరగాళ్లు ఆశ చూపించి,డబ్బులు తస్కరిస్తున్నారని, జాగరూకతతో ఉండాలన్నారు. యువత మత్తు పదార్థాలు,మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.మత్తు పదార్థాలువ్యక్తి జీవితాన్ని సర్వ నాశనంచేస్తాయని అన్నారు.తల్లిదండ్రులు తాము సాధించలేని వాటిని తమ పిల్లలు సాధించాలని కోరికతో ఉంటారని ఆవిధంగా చదివిస్తారన్నారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని పిల్లలు నిలబెట్టాలని కోరారు.విద్యార్థులు సమయాన్ని వృధా చేయరాదని సమయం విలువ తెలుసుకొని ప్రతి విద్యార్థి నడుచుకోవాలని సూచించారు.చెడు వ్యసనాల బారిన పడవద్దు అన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనికోరారు. విద్యార్థులు ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై తమ తల్లిదండ్రులకు పెద్దవారికి అవగాహన కల్పించాలన్నారు. బ్యాంకు లావాదేవీలు చరవాణి లావాదేవీలు వంటి వాటిపై పూర్తిస్థాయిలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. రహదారి భద్రత నియమాలు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం హెల్మెట్ ను విధిగా ధరించడం వంటి వాటిపై తల్లిదండ్రులుసూచించాలన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఐ అశోక్, పోలీస్ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నారాయణగిరి సబ్ సెంటర్ ను తనిఖీ చేసిన డిఎంహెచ్వో



### విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి అప్పయ్య

ధర్మసాగర్ మార్చి 5 (మేజర్ న్యూస్ ) విధి నిర్వహణలో వైద్యులు అప్రమత్తంగా ఉండి నిరుపేదలకు వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య కోరారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామంలో ని సబ్ సెంటర్ ను ఆయన తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో నిర్మించిన సబ్ సెంటర్ భవనాన్ని నిర్మాణం పూర్తి చేసుకుందని సదరు కాంట్రాక్టు ద్వారా భవనం అధికారులకు అప్పగించబడినందున త్వరలో ఓపెనింగ్ సెర్మనీ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని గర్భవతులకు చెడ్డీకాలపై ఆయన సంబంధిత వైద్యాధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ ఎస్ గోపీనాథ్, డాక్టర్ భూపతి పిడిఎమ్ఓ రామ్మోహన్రావు హెల్త్ సూపర్వైజర్లు రమాదేవి ఏఎన్ఎం సునీత, రజిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

### నకిలీ పురుగు మందులను అమ్మే వ్యక్తులపై కేసు నమోదు. నకిలీ మందులను కొని రైతులు మోసపోవద్దు. వ్యవసాయ అధికారి స్వామినాథ్



పెద్దవంగర, మార్చి 5,(సూర్య న్యూస్)మండలంలో నకిలీ పురుగు మందుల అమ్మకం కలకలం రేపింది. బుధవారం మండలంలోని చిట్యాల గ్రామ శివారులో నకిలీ మందులు అమ్ముతున్న విషయం తెలుసుకున్న మండల వ్యవసాయ అధికారి స్వామినాథ్ సదరు వ్యక్తిని నిలువరించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రభుత్వ అనుమతి లేని నాసిరకం మందులను రైతులకు అమ్మడం చట్టరీత్య నేరమని, దంతాలపల్లి మండలం రేపోని గ్రామానికి చెందిన చెంచలి శ్రీను మరియు తొర్రూర్ కు చెందిన గుంజ సైదులు అనే వ్యక్తులు నకిలీ పురుగుమందులను అమ్ముతున్నారని స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా ఎస్సై క్రాంతి కిరణ్ కేసు నమోదు చేసి నకిలీ మందులను స్వాధీనం చేసుకొని,దర్యాప్తు అనంతరం చట్టరీత్యా చర్య తీసుకుంటామని తెలిపారు.

## మండల కేంద్రంలోఘనంగా గౌతమ్ రెడ్డి జన్మదిన వేడుకలు



శాయంపేట, మార్చ్ 5, మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే జనరల్ వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్, భూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిల కుమారుడు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు, జిఎంఆర్ ఎం ట్రస్ట్ చైర్మన్ గండ్ర గౌతమ్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని చౌరస్తాలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు మారేపల్లి మోహన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గండ్ర గౌతమ్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని,జిఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్న గౌతమ్ రెడ్డిని అభినందిస్తు, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తమ తల్లిదండ్రులు గండ్ర జ్యోతి, వెంకటరమణ రెడ్డి ల దీవెనలతో ప్రజల కొరకు అనేక సేవా కార్యక్రమాలు చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మైలారం గ్రామం మాజీ సర్పంచ్ అరికెళ్ల ప్రసాద్, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, నాయకులు అరికెళ్ల దేవయ్య, ధైర్యంపల్లి సుమన్, ఎం డి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.